**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ కొలువైన వైఖానస ఆగమ ఆలయంపై తరచూ విమానాలు, హెలికాప్టర్లు ప్రయాణించడం భక్తులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించే విషయంలో కేంద్ర విమానయానశాఖ సహకరించకపోగా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే ఆరోపణలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం రెండు హెలికాప్టర్లు ఏకంగా దేవదేవుడు గోవిందుని ఆలయంపై వెళ్ళడంతో శ్రీవారి భక్తుల్లో మరింత అలజడి రేపుతోంది. వైఖానస ఆగమం ప్రకారం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరుడు సాక్షాత్తు వైకుంఠంలో మహావిష్ణువు అని, విమానవేంకటేశ్వరుడు కావడంతో ఆలయం పరిసరాల్లో విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్‌లు వినియోగం నిషేధం. అయితే దీన్ని పటిష్టంగా కఠినంగా అమలుచేయడంలో టిటిడి యంత్రాంగం చర్యలు తీసుకోలేకపోతోంది. సోమవారం ఉదయం ఏకంగా రెండు హెలికాప్టర్లు ఆలయం మీదుగా చక్కర్లు కొట్టడంతో ఆలయ అర్చకులు ఒకింత ఆందోళన చెందారు. ఇప్పటికే తిరుమల ఆలయం మూడెంచెల భద్రతలో ఉంది. అయితే తరచూ విమానాలు, హెలికాప్టర్లు వెళుతున్నా పట్టించుకునేవారే లేదు. హెలికాప్టర్లు ఆలయం మీదుగా చక్కర్లు కొట్టడం ఎక్కడ నుండి వచ్చాయనేది తెలుసుకోలేకపోయారు. చెన్నై విమానాశ్రయం ఏటిసి కంట్రోల్ పాయింట్, నేవీ అదికారుల నుండి రాత్రి 7గంటల వరకు తగిన సమాచారం లేకపోయింది. విజిలెన్స్ వర్గాలు కూడా ఆరా తీస్తున్నా సమాచారం మాత్రం బయటకు రాలేదు.



## ఎస్సీ,బహుజన వర్గాలు చంద్రబాబుకు ఓటెయ్యరు

### - వైఎస్సార్సీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** దళితుల పుట్టుక ప్రశ్నించినా,బలహీన వర్గాలను తోక కోస్తానని హెచ్చరించిన చంద్రబాబును ఆయా సామాజిక వర్గాలు నమ్మరని,ఎన్నటికి ఆయన మద్దతు ఇవ్వరని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి(ఎస్సీ),ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ ఆరోపించారు. దళితులను నువ్వెంత హీనంగా చేస్తావో బహుజన వర్గాలు మరవలేవనారు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, ఆయన అనుకూల మాధ్యమాలు పేద ప్రజలకు సంక్షేమపథకాలు అందకుండా చేసి,మరో పక్క దొంద వాగ్దానాలు చేసారన్నారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు ముసుగులో డబ్బును ఏటీఎంగా వాడుకున్నారని ఆరోపించా రన్నారు.

## ఆర్యవైశ్యసామాజికవర్గం ఎక్కువగా ఉన్నచోట సీట్లు కేటాయించాలి:

### ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వరరావు

**విజయవాడ, మార్చి 11, ప్రభాత'వార్త' :** రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్య సామాజిక వర్గ ప్రజలు ఎక్కడ ఎక్కువగా వుంటే ఆయా నియోజకవర్గాల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రాధ్యక్షులు జయంతి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టికెట్‌ను ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు కేటాయించాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కోరుతూ ఆర్యవైశ్య మహాసభ తీర్మానం చేసింది. రాష్ట్రకార్యవర్గ సమావేశంలో అన్ని జిల్లాల పాలకవర్గం పాల్గొని రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యుల పాత్రపై దృష్టిసారించి చర్చలు నిర్వహించారు.

## వైభవంగా గౌరీ శంకరుల కళ్యాణం

**శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త** మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో పండగ వాతావరణమే. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఉత్సవంలా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిఆదేశాలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక



శ్రీనివాసులు ఇఒ వి యస్.నాగేశ్వరరావు గతంలో కన్నా భిన్నంగా నిర్వహించాలని భావించారు. అందుకు చర్యలు తీసుకున్నారు. ప్రణాళికలు రచించుకున్నారు. విజయం సాధించారు.శ్రీకాళహస్తిలో వెలసిన గౌరీ శంకరుల కళ్యాణోత్సవం సంప్రదాయబద్ధంగా సోమవారం వేకువజామున జరిగింది. వేలాది మంది భక్త జనులు విఐపిలు వీక్షిస్తుండగా దేవదేవుని కళ్యాణం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాధానార్చకుల మంత్రాలతో భోళాశంకరుని మాంగల్యధారణ శాస్త్రోక్తంగా భావి తరాలకు హిందూ సంప్రదాయంలో వివాహానికి గల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఎంతోప్రాముఖ్యత ఉంది. ఈ కళ్యాణంతో పాటు అనాదిగా నిరుపేదలు,మొక్కులు కల్గిన వారు ప్రేమజంటలు రెండవ పెళ్ళి చేసుకోవాలనుకునే వారు పాల్గొని స్వామి అమ్మవార్ల మాంగల్యధారణ సందర్భంగా వివాహం చేసుకోవటంఆనవాయితి. ఈ అనవాయితిఈ ఏడాది కూడా సాగింది. అయితే కొంత కాలం దొంగపెళ్ళిళ్ళు విచ్చల విడిగా జరుగుతున్నాయని గగ్గోలు పుట్టింది. తరువాత బాల్యవివాహాలకు సంబంధించి రభస చెలరేగటంతో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2005వ సంవత్సరం సరాసరి ఇక్కడకు మానవహక్కుల కమీషన్ రావటంతో ఈ సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యత చోటు చేసుకుంది.అప్పటి నుంచి ఇక్కడ బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా రెవెన్యూ,పోలీసు, దేవదాయశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. సోమవారం వేకువజామున జరిగిన కళ్యాణోత్సవంలో బాల్యవివాహాలు దాదాపుగా కనబడలేదనే చెప్పాలి.వివాహాలు చేసుకున్న వారంతా రెవెన్యూశాఖ అధికారుల వద్ద ధృవీకరణ పత్రాలు తెచ్చుకున్నారు. దాంతో సమస్య కనబడలేదు. కైలాసనాధుని కళ్యాణోత్సవం అంటే శ్రీకాళహస్తి చుట్టుపక్కల జనానికి ఎంతో సంబరం తమ ఇంటిలో వివాహ సంబరం ఉన్నట్లు భావిస్తారు.

చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా భక్త జనం కళ్యాణోత్సవం రాత్రి కదలి వచ్చారు. దాంతో పట్టణంలో ఎటు చూసినా భక్తజనుల సందడికనబడింది. ఈ నేపథ్యంలో బాల్యవివాహాల పీట ముడి స్వామిఅమ్మవార్ల కళ్యాణానికి వచ్చే జనం తగ్గారు. అయినా స్వామి అమ్మవార్ల కళ్యాణం చూడటానికి భక్తులు సంబర పడుతుంటారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అలంకారమండపంలో శ్రీకాళహస్తీశ్వరుడుగా వెలసిన కైలాసనాధుని వధువుగా ముస్తాబు చేసారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారిని వధువుగా కన్నుల మిరుమిట్లు గోల్పునట్లు, ఇట్టె ఆకట్టుకునే విధంగా శోభాయమానంగా ముస్తాబు చేసారు.పట్టణంలోని తేరువీదిలో గల వాహనాల మండపం వద్ద స్వామి వారిని అంబారి వాహనంపై, అమ్మవారిని సింహవాహనంపై ప్రతిష్టించారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మొదట పూజల్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.యస్.నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ మొదటి పూజలు అందించి శ్రీకారం చుట్టారు.

## రుద్రాక్షల పల్లకిలో స్వామి, అమ్మవార్లు దర్శనం



**శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామిఅమ్మ వార్లు రుద్రాక్షల పల్లకిలో భక్త జనులకు దర్శనమిచ్చారు.ఆదివారం రాత్రి నుంచి పట్టణంలో ఎటు చూసిన భక్తులే స్వామి అమ్మవార్ల వివాహ వేడుకల్లో పరవశించారు. సోమవారం వేకువ జామున జరిగిన వివాహానికి భారీ ఎత్తున కానుకలు సమర్పించారు. ఉదయం నూతన వధూవరులు భక్తుల నీరాజనాల్ని అందుకుంటూ హారతులందుకుంటూ ముందుకు సాగారు.బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారు వీదుల్లో భక్తుల నుంచి హారతులందుకుంటూ ఉదయం 9గంటలకు బిక్షాల గాలిగోపురం పక్కనే ఉన్న ఏనుగుల మండపం వద్దకు చేర్చారు. అక్కడ సంప్రదాయ డోలు, సన్నాయి కళాకారులు ఆదమరచి నాట్యాలు చేస్తూ ఆలయానికి చేర్చారు. ఆలయం నుంచి బోయిలు మోసుకుంటూ పట్టణంలో ఊరేగింపు సాగించారు. స్వామి అమ్మవార్లు రుద్రాక్షల పల్లకిల్లో పయనిస్తుండగా 'రుద్రాక్షల కదలిక శివ శివా అన్నట్లు' వినబడింది. ఉత్సవాల్ని నాలుగుమాడావీధులతో పాటు బాబూఅగ్రహారం మీదుగా సాగించారు.

## నూతన ఆర్టీఐ కమీషనర్ల ప్రమాణ స్వీకారం



నూతన ఆర్టీఐ కమీషనర్లుగా నియమితులైన సునీల్ చావలి, రెహనాబేగం,ఉదయభాస్కర్ అల్లారెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమాచార కమీషన్ పరిధిలో నూతనంగా కమీషనర్లు నియమమితులైన సునీల్ చావలి, రెహనాబేగం,ఉదయభాస్కర్ అల్లారెడ్డి తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేయించారు.విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.రాజ్యాంగ బద్ధంగా రూపొందించిన సమాచార హక్కు చట్ట పరిరక్షణకు కృషి చేస్తామని వారంతా ప్రమాణం స్వీకారం సందర్భంగా ప్రతిజ్ఞ చేసారు.రాష్ట్రంలో అత్యంత బాధ్యతాయుతంగా సమాచార కమీషన్ వ్యవహరిస్తోందని సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.ఆర్టీఐ కమీషనర్లు అంతా నిష్పక్షపాతంతో వ్యవహరించాలని సూచించారు.వారంతా తమ పదవులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీఏ పరిధిలోని ప్రతి యాక్ట్ పట్ల మంచి అవగాహనతో ముందుకు అడుగులు వేయాలన్నారు.



## పురందేశ్వరితో గుడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ భేటీ

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్తప్రతినిధి:** గుడూరు ఎంఎల్ఏ వరప్రసాద్ సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని కలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
తేది: 05.03.2024
MPLADS
11.03.2024 26.03.2024
www.apeprocurement.gov.in
DIPR.No. 13431/CL/Advt/1/1/2022-23 తేది: 11.03.2024

వార్త

తమ కాళ్లమూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.

-ట్రోయ్‌గార్డెన్

# సంక్షేమం పేరుతో సంక్షోభం వద్దు

'దొ రతనంబునందు, దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు'ఇది ఎవరిని ఉద్దేశించి ఏ సందర్భంలో ఎంతకాలం క్రితం అన్నారోకానీ ఇందులో చాలా అర్థంఉంది. అంతకుపూర్వం కూడా శ్రీనాథ కవి ' సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునే వాడికి నీకెందుకు ఇద్దరు భార్యలని' ఏకంగా పరమశివుడినే ప్రశ్నించాడు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీకాటక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, ప్రభుత్వం కానీ, సంస్థలు కానీ, కనీస ఆదాయం లేకుండా నడిపించడం సాధ్యంకాదనేది వాస్తవం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వాలు వెచ్చిస్తున్న ఈ రోజుల్లో పాలకులకు నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మనది సంక్షేమ ప్రభుత్వం. దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేదలకు చేయూతనందించాల్సిన అవసరం ఉంది. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. సంక్షేమ కార్యక్రమాలు లెక్కకు మించి అమలు చేస్తున్నప్పుడు నిధులు ఎంత అవసరమో ప్రస్తావించాల్సిన పనిలేదు. ఇందుకోసం ప్రజల మీద భారం వేయాల్సిందే. అధికారంలో ఎవరు ఉన్నా ఏదో ఒక రూపంలో ప్రజల వద్ద నుంచి డబ్బు వసూలు చేయడం తప్పదు. కానీ అందుకు ఒక పద్ధతి, విధానం ఉండాలి. మార్గం ఉండాలి. ఈ నిధుల సేకరణలో ప్రజలకు కష్టనష్టాలు ఉండకూడదు. అది మోయలేని భారంగా కాకూడదు. పన్నుల విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం వెనుకాడడం లేదు. పన్నుల కారణంగానే ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక్క నిత్యావసర వస్తువులే కాదు వైద్యం, విద్య, ఒకటేమిటి అన్ని రకాలుగా వ్యయం అందుకోలేనంతగా పెరిగింది. రోజూ రెక్కాడితే కానీ డొక్కాడని వారి సంగతే కాదు మధ్యతరగతి ప్రజలు, ఎగువ మధ్యతరగతి వర్గాలు అల్లాడిపోతున్నారు. సంక్షేమ కార్యక్రమాలు పెరిగేకొద్దీ ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అప్పులు తీసుకున్నా వడ్డీల రూపంలో కూడా భారం పడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా పన్నులు ఎక్కడ వేయాలి? ఎలా వేయాలి? అనేది పాలకుల నిత్యాన్వేషణగా మారిపోయింది. మద్యంవిషయంలో ప్రభుత్వం ఆర్థికపరంగానే కాదు, ఆరోగ్యపరంగా కూడా ప్రజలతో ఆడుకుంటుంది. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా మారిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. యేడాది యేడాదికి మద్యం ఆదాయం పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం తెలంగాణలోనే ఈ ఆర్థిక సంవత్సరంలో నలభైవేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయం ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేవలం ఆదాయం పెంచుకునేందుకే టార్గెట్‌లు పెట్టి మద్యం విక్రయాలు చేస్తున్నారు. బెల్టుషాపులతో ఎన్నికోట్ల మంది ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారో ప్రధానంగా అనారోగ్యానికి గురై కొందరు శాశ్వత రోగాలపాలై మంచం పట్టి కృంగి కృశించి పోతున్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరొకపక్క మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాల్లో అధికశాతంవాహన చోదకులు మద్యంమత్తులో ఉన్నవారేనని దర్యాప్తు అధికారులే అంగీకరిస్తున్నారు. ఇక అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు లాంటి నేరాలు పెరగడానికి మద్యం మత్తే కారణమవుతున్నది. మద్యం మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. మద్యపానానికి డబ్బు ఇవ్వలేదని సొంత తండ్రినే కుమారుడు చంపుతున్న ఉదంతాలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా ఆదాయం కోసం మద్యాన్ని వదిలిపెట్టే పరిస్థితుల్లో పాలకులు లేరు. వాస్తవంగా మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు మనకు అందించిన అమృతసందేశం. మద్యపానానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడు ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీనుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగానే రాయలసీమ, ఆంధ్రప్రాంతాల్లో ఆనాడు దీనిని విజయవంతంగాఅమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగామద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూఆనాడు ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా వ్యవహరించింది. తాగుబోతులు అంటే ప్రజల్లో ఆనాడు హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. ఒకదశలో మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలిపెట్టక తప్పదనే పరిస్థితి తీసుకువచ్చారు. కానీ కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో మద్యపాన నిషేధానికి తూట్లు పొడవడం ఆరంభించి ఇప్పుడు ఆదాయం కోసం ప్రభుత్వమే తాగించే పరిస్థితికి చేరుకుంది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోతున్నది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచి పనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా పాలకులు విశాల దృక్పథంతో ఆలోచించాలి. సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించడం ఏమాత్రం సమంజసంకాదు.

నిన్నటి తప్పుల గురించి కాని రేపు రాబోయే కష్టం గురించి కాని దిగులుపడటమే అతి గొప్ప కాలహరణం.



మహాత్మాగాంధీ

ప్రతి వ్యక్తి గొప్పవాడు కావడానికి ప్రయత్నించవచ్చు. కాని అది ఇతరుల పతనం ద్వారా మాత్రం కాకూడదు.



జాన్సన్

# ఈసారైనా నవభారతం ఆవిష్కృతమవుతుందా?

**త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది. అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సా మాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాట వాస్తవం. దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన, నవజీవన, సమసమాజ స్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి. ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమో వేచిచూడాలి.**

తిప్పినేని రామదాసప్ప నాయుడు

భారత రాజకీయ యవనిక మీద మరో ఎన్నికల సంగ్రామం ప్రారంభమైంది. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు దేశ సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలు 17సార్లు జరిగినాయి. ఇందులో నాలుగుసార్లు మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు 18వసారి ఎన్నికలకు జాతర ప్రారంభమైంది. డెబ్బైఐదు సంవత్సరాల వెనక్కి వెళ్లి ఆ తర్వాత జరిగిన జరుగుతున్న పరిణామాలను ఒకసారి పరిశీలిస్తే అనేక రకాల ఆసక్తికరమైన అంశాలు అవగతమవుతున్నాయి. మనదేశం, మన ఆత్మగౌరవం, మన రాజ్యాంగం, మన పాలనా విధానం అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం లక్షలాది మంది అనేక విధాలుగా పోరాడి ఎన్నో అవస్థలుపడ్డారు. కోట్లాది ప్రజల భారత గొంతుకనాడు స్వరాజ్యం కోసం కదం కలిపింది. వేలాది మంది వీరులు అమరులయ్యారు. ఇలా వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజల చేత అనేవిధంగా ప్రజాస్వామ్యం ఏర్పడింది. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికల ద్వారా త్వరితగతిన అభివృద్ధి సాధించబోతున్నామని చెప్పారు. ఇలా 17 సంవత్సరాలు పాలన సాగించారు. తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి కేవలం 18 నెలలు మాత్రమే అధికారంలో కొనసాగి కాంగ్రెస్ పార్టీపెద్దలు చెప్పినట్లు నడుచుకున్నారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ ప్రధానిగా వచ్చారు. 'గరీబీ హఠావో', (పేదరికం నిర్మూలన), నినాదాన్ని భుజానికెత్తుకొని దేశమంతా కలియతిరిగారు. మధ్యలో రెండున్నర సంవత్సరాలు మినహా ఈమె కూడా 1966 నుంచి 1984 వరకు ఇంచుమించు 17 సంవత్సరాలు పాలన సాగించారు. నియంతృత్వానికి చరమగీతం పాడి అసలైన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ కాంగ్రెసేతర పార్టీలు అన్నీ ఒకేకూటమిగా ఏర్పడ్డాయి. 1977లో జనతా పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ కూటమి తరపున మొరార్జీ దేశాయ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఏవేవోకొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అనేక పార్టీల కూటమి కావడంతో రకరకాల లుకలుకలు వచ్చాయి. కూటమి చీలిపోయింది. ప్రభుత్వం కూలిపోయింది. పార్లమెంట్‌లో అడుగుపెట్టకుండానే చరణ్‌సింగ్ ఆరునెలలు ఆపద్ధర్మ ప్రధానిగా వ్యవహరించారు. మళ్లీ 1980లో ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నిక అయ్యారు. 1984లో అక్టోబరు 31న దారుణహత్యకు గురయ్యారు. ఇందిరాగాంధీ తర్వాత రాజీవ్ గాంధీ ప్రధానిగా వచ్చారు. 1989 వరకు ఆ పదవిలో కొనసాగారు. 'బేకారీ హఠావో' (యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన) నినాదాన్ని హోరెత్తించారు. 1989లో మళ్లీ కొన్ని పార్టీలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మరో గొడుగు కిందికివచ్చాయి. ఈకొత్త కూటమి ద్వారా 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓడిపోయింది. జనతాదళ్ పార్టీ కూటమి ద్వారా విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రధానిగా ఎన్నికయ్యారు. జాతీయ పార్టీ బిజెపి, ఆ కూటమికి బయటి నుంచి మద్దతు ఇచ్చింది. వి.పి.సింగ్ సామాజిక న్యాయం అంటూ మండల కమిషన్‌ను తెరమీదకు తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా బిసిలకు అగ్రతాంబూలమంటూ 'మండల కమిషన్' సిఫార్సు మేరకు బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారు. ఇది మరో రూపంలో అవతలి వర్గాల ఆందోళనకు దారితీసింది. దాని ద్వారా విపి సింగ్ ప్రభుత్వం యేడాది కాలానికే కుప్పకూలింది. చంద్రశేఖర్ ఆరు నెలలుప్రధానిగా కొనసాగారు. 1991 మధ్యంతర పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఉన్న రాజీవ్ గాంధీ హత్య చేయబడ్డారు. పివి నరసింహారావు మొదట కాంగ్రెస్ (ఐ)పార్టీకి సారథిగా ఎన్నికై ఆ తర్వాత ప్రధానిగా ఎంపికయ్యారు. అయితే పివి కూడా మైనార్టీ కూటమి ద్వారానే అయిదేళ్లు పాలన సాగించారు. వీరు ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేశారు. 1996లో పి.వి ప్రభుత్వం ఓడిపోయింది. కాంగ్రెసేతర పార్టీల కూటమి ద్వారా 'యునైటెడ్ ఫ్రంట్' అధికారం చేపట్టింది. దేవేగౌడ పియం పీఠం మీద ఆశీనులయ్యారు. వీరు కూడా యేడాది కాలానికే పదవి నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఐ.కె గుజ్రాల్ కేవలం నాలుగు నెలలు ప్రధానిగా కొనసాగారు. 1998 నుంచి 2004 వరకు ఏడు సంవత్సరాలు అటల్‌బిహార్ వాజ్‌పేయి బిజెపి కూటమి ద్వారా ప్రధానిగా వ్యవహరించారు. వీరు సుపరిపాలన, జాతీ యపాలన అనుసంధాన ప్రక్రియ అంటూ ముందుకు సాగారు. 2004లో కాంగ్రెస్ (ఐ) పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది. మన్మోహన్ సింగ్ పదేళ్లు ప్రధానిగా కొనసాగారు. పేదలకు, రైతు కూలీలకు అండదండలు అంటూ పారదర్శక పాలన అంటూ కొన్నిసంస్కరణలు తీసుకువచ్చారు. 2014 లో యుపిఎ కూటమివద్దు ఎన్డీయే కూటమిముందు అంటూ దేశ ప్రజలు మళ్లీ బిజెపి కూటమి అయిన ఎన్డీయేకు అధికారం అప్పగించారు. ఈ ఎన్నికలలో బిజెపికి మ్యాజిక్ ఫిగర్ దాటి 287 సీట్లు వచ్చాయి. నరేంద్రమోడీ ప్రధాని అయ్యారు. నల్లధనం వెలికితీత, నిరుద్యోగ నిర్మూలన, జాతీయస్థాయిలో నదుల అనుసంధానం, అవినీతి నిర్మూలన, పేదరిక నిర్మూలన అంటూ చెప్పారు. 2019ఎన్నికలలో మళ్లీప్రధానిగా మోడీయే ఎన్నికయ్యారు. ఈసారి బిజెపికి 303సీట్లు వచ్చాయి. ఇంకా మోడీ ప్రధానిగా కొనసాగుతున్నారు. పదేళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఇలా ఎంతోమంది నేతలు ప్రధానులుగా కేంద్రమంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా పాలన అందించారు. అనేక రాజకీయ పార్టీలు దేశ సార్వభౌమాధికారాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుంటూ వస్తున్నాయి. అయినా నేటికీ 140కోట్ల భారత జనాభాలో నలభై కోట్ల మంది పేదలుగా ఇరవై కోట్లమంది అత్యంత నిరుపేదలుగా జీవిస్తున్నారు. కూడు, గూడు, గుడ్డలేని వారు కూడా చాలా మంది ఉన్నారు. నేటి మన పాలకుల విధానాల ద్వారా ధనవంతుడు మరింత ధనవంతుడిగా, పేదవాడు మరింత పేదవానిగా మారిపోతున్నాడు. సగటు మధ్యతరగతి ప్రజలు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి అప్పుల్లోనే చనిపోతున్నారు. నాటి ప్రధాని నెహ్రూ మొదటి, రెండు పంచవర్ష ప్రణాళికల కాలాన్ని అప్పటి పరిస్థితులను బట్టి వ్యవసాయరంగానికి పెద్దపీటవేశారు. ఆ వ్యవసాయం రంగమే నేడు రైతులకు గుదిబండగా మారింది. నేటికీ మనదేశంలో 49శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర అనేది ఎండమావిగానే మిగిలిపోయింది. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయికరణతోపాటు భూపరిమితి చట్టాన్ని తీసుకువచ్చి కొంతమేర పేదలకు భూములు పంచడం వంటివి చేశారు. అయితే ఆమె హయాంలో ప్రారంభమైన రాజకీయ అనైతిక పద్ధతులు నేడు వికృత రూపం దాల్చాయి. విపి సింగ్ ఆ రోజు చెప్పిన బిసిలకు రిజర్వేషన్లు అనేవి నేటికీ చట్టసభల్లో బిసిలబిల్లు అనేది అమలుకావడం లేదు. వాజ్‌పేయి హయాంలో జాతీయ స్థాయిలో తీసుకొచ్చిన కొన్ని అనుసంధాన విధానాలు కొంతమేర మంచిఫలితాలు ఇస్తున్నప్పటికీ నదుల అనుసంధానం అనేది ఇంకా పూర్తికాలేదు. నీటి కోసం కొన్ని ప్రాంతాల మధ్య, కొన్ని రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరిగే ప్రమాదం ముంచుకొస్తున్నది. మన్మోహన్ సింగ్ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో నేటి పాలకులు సవాలక్ష కొర్రీలతో అడ్డుకట్టలు వేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కూడా వారి హయాంలోనే వచ్చింది. దీనిని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయవలసిఉంది. మోడీ హయాంలో 370 ఆర్టికల్ రద్దుద్వారా ఒకే దేశం ఒకే ప్రజ' అనేనినాదం బాగున్నప్పటికీ నాటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ పరిస్థితులు అగుపిస్తున్నాయి అనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.' త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది. అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సామాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాటవాస్తవం. దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన, నవజీవన, సమసమాజస్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి. ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమోవేచి చూడాలి. ●



# దేశంలో పేదరిక నిర్మూలన అంకెల్లోనే?

ఐ.పి.రావు

భారతదేశంలో ఐదు శాతం మంది గత దశాబ్దకాలంలో పేదరికం నుంచి బయటపడ్డారు అని ఘనంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2011-12 కుటుంబ వినియోగ వ్యయ సర్వేతో పోల్చుతూ నేడు నీతిఆయోగ్ నివేదిక పేర్కొంది. కానీ 2011-12 సర్వేలోని ప్రమాణికాలు పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం ప్రస్తుత ఈరోజు ఆదాయం, రుణాలు, ప్రభుత్వ ఉచిత పథకాలు ఆధారంగా పేదరికం తగ్గింది అని ప్రకటించారు. ఇది ఏమాత్రం సమంజసం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, అధిక ధరలు పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుంటే, పేదరికం తగ్గింది అని ఎలా చెప్పగలరు అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగం పెరుగుతుంది. ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో డిగ్రీలు, బి.టెక్ వంటి సాంకేతిక విద్యలో పట్టాలు పొంది మార్కెట్లోకి ప్రవేశిస్తున్న వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక అలమటిస్తుంటే, పేదరికం తగ్గింది అని చెప్పడం హాస్యాస్పదం. జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాలు, దేవాలయాలు, విగ్రహాలు నిర్మాణంచేస్తూ, సామాన్య ప్రజలకు అందుబాటులో లేని వందే భారత్ రైళ్లు ప్రవేశపెడుతూ ఇదే అభివృద్ధి అని, త్వరలో మూడోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందుతుంది అని నేటి పాలకులు చెబుతూ పేదరికంపై అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రజల కనీస అవసరాలు అయిన కూడు, గూడు, గుడ్డ లేకుండా కొన్ని కోట్ల మంది ప్రజలు దేశంలో కాలం గడుపుతున్నారు. అందుచేతనే కదా అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్రప్రభుత్వం ఉచిత, సంక్షేమ పథకాలు పెంచుతూపోతున్నారు. వాస్తవంగా ప్రజలు పేదరికం నుంచి బయటపడితే ఉచిత సంక్షేమ పథకాలు తగ్గాలి కదా? మరి రోజురోజుకు పెరగడం ఏమిటి? అని ఆర్థిక నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిజంగా పేదరికం తగ్గితే వలసలు ఆగాలి కదా? రోజురోజుకు అంతర్గత, అంతర్జాతీయ వలసలు పెరగడం ఏమిటి? కనీసం తాగడానికి నీళ్లు లేని ఆవాసాలు దేశంలో అనేక రాష్ట్రాల్లో నేటికీ కనపడుతుంది. డోలీలు పైనే గిరిజనుల ప్రయాణాలు, విద్యుత్ లేని ఇల్లు లక్షల సంఖ్యలో ఉన్నాయి. ఆకలి సూచీలో మనం ఎక్కడఉన్నామో మన అందరికీ తెలుసు. నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు ఎలా మండుతున్నాయో, ఆ మంటల్లో మన వేతనాలు ఎలా కరిగిపోతున్నాయో పాలకులకు తెలియడం లేదా? కేవలం సెన్సెక్స్ నిఫ్టీ సూచీలు రికార్డుస్థాయిలో రాణించడం, జిఎస్టీ ప్రతి నెలా 1.7 లక్షల కోట్ల రూపాయలు రావడంతో దేశం అభివృద్ధి చెందుతున్నది అని పాలకులు చెబుతున్నమాట. మేడిపండు చూడ మేలిమై ఉండు అన్నట్లు ఉంది. వాస్తవానికి పేద, మధ్యతరగతి ప్రజల జీవనప్రమాణాలు ఎలాఉన్నాయో ఇకనైనా పాలకులు గ్రహించాలి. విద్యావైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలన చేయాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో కూడా వ్యవ సాయరంగానికి తక్కువ నిధులు కేటాయించారు. సబ్సిడీలు రాయితీలపై కోతలు విధించారు. ఉన్నత విద్యారంగానికి కేటాయింపులు అంతంత మాత్రమే జరిగాయి. ప్రత్యేకించి యు.జి.సికి 60 శాతం మేర నిధులు తగ్గించడం జరిగింది. నేటికీ దేశ ఆర్థిక వ్యవస్థకువెన్నుముకగా వ్యవసాయ రంగమే ఉన్నది. అటువంటి వ్యవసాయ రంగానికి రైతులకు బడ్జెట్లో నిధులు కోత పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో రైతులు పోరాడుతున్న 'కనీస మద్దతు ధర'కు నేటికీ కేంద్ర ప్రభు త్వం భరోసా ఇవ్వకపోవడం గమనార్హం. అంటే వ్యవసాయ రంగం, రైతులపై నేటి పాలకులు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో కనీసం ఎన్నికల వేళ పౌర సమాజం వాస్తవాలు గ్రహించాలి. రాబోయే ఎన్నికల్లో పేద మధ్యతరగతి, రైతులు, యువత ఆశయాలు నెరవేర్చే పార్టీలకు దేశ ప్రజలు అండగా నిలవాలి. ●

# కాలుష్యంతోనే ఉష్ణోగ్రత పెరుగుదల

మోటె చిరంజీవి

మార్చి మొదలైంతో లేదో అప్పుడే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా ఇబ్బంది పడుతున్నాయి. పలుచోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మార్చిలోనే ఎండలు ఇలా దంచికొడుతుంటేముమ్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఉదయం 9గంటలు దాటిన తర్వాత బయట అడుగుపెట్టేందుకు జంకుతున్నారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాత బయటకు వస్తున్నారు. మిగతా సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావడం లేదు. గతేడాది మార్చి నెలతో పోల్చితే ఈ యేడాది ఇదే నెలలో ఎండలు పెరగనున్నాయి. గతేడాది మార్చినెలలో 36డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈసారి పెరిగే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లేవారు తెల్లవారుజామున పనికి వెళ్తున్నారు. ఉపాధి పనికి కూడా ఉదయాన్నే వెళ్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అటకెక్కించిన కూలర్లను కిందికి దించుతున్నారు. కొందరు కూలర్లు కొనేందుకు సిద్ధమవుతున్నారు, మరికొందరు ఎసిలు, ఫ్యాన్లు, కూలర్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. మధ్యాహ్నం కూల్‌డ్రింగ్ షాపులు, చెరుకురసం, పళ్ల రసాలు, కొబ్బరిబోండాల దుకాణాల వద్ద రద్దీ కనిపిస్తున్నది. ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఎండకు తాళలేక చిరువ్యాపారులు మధ్యాహ్నం కాకముందే ఇళ్లకు చేరుకుంటున్నారు. మార్చిలోనే ఇంత ఉక్కపోతగా ఉంటే మరి ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఏంటి? ఈ విధంగా రోజురోజుకు వడగాలులు పెరగడానికి కారణం ఏమిటి అని పరిశీలిస్తే భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మనదేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధ రకాల జీవులు, అవి ఏర్పరచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణం పనిచేయడానికి సహాయపడుతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావ రణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. తీవ్రమైన వేడి, పొడి గాలుల కారణంగా సంభవించే అడవి మంటలు,



సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడంవల్ల తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా, తీరప్రాంత వరదలు, అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం తరచుగా సముద్రపు వేడి తరంగాలు, పిహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచుపలకలు ద్రవీకరణ చెందడం ఇవన్నీకూడా పర్యావరణ మార్పులవల్ల వస్తున్నాయి. రానున్న రోజులలో మనదేశం తీవ్రమైన వడగాల్పులతో ఇబ్బందిపడుతుందని వాతావరణమార్పులపై అంతర ప్రభుత్వాలసంఘం నివేదిక గత సంవత్సరం హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారతదేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి, పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. 1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్ర వడగాల్పులు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాల్పుల తీవ్రత 15 శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరగడంవల్ల వడగాలులు వీచి వాటి ప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెల, మేకల పెంపకం, చెరవులలో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలోకన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాల రేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహార ధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చి నష్టపోయే అవకాశం ఉంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదల కోసం అనేక చర్యలు చేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల మొబైల్ వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా ఫ్యాక్టరీలనుండి వెలువడే వ్యర్థాలనుకాల్చడం ద్వారా, వాతావరణం కలుషితమైన భూమిపై కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలైన ఓజోన్‌పై ప్రభావంచూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. ●

# ప్రజావాక్కు



## శబ్దకాలుష్యంతో ఇబ్బందులు

ప్రతి నిత్యం దేవుని మందిరాల వద్ద, అనేక ఉత్సవాల సందర్భంగా, ఊరేగింపుల సందర్భంగా పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లతో, డీజేబాక్స్‌లతో పెద్దగా భరించరానంత శబ్దంతో పాటలు పెట్టడం ఈ మధ్యకాలంలో ఫ్యాషన్ అయిపోయింది. ఈ శబ్దకాలుష్యం మూలంగా పసిపిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. పసిపిల్లలు ఎంతో భయపడుతున్నారు. ఎంతో మందికి నిద్రాభంగం. రాత్రివేళల్లో ఎవరికీ ప్రశాంతత ఉండడం లేదు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు. చదువుపై ఏకాగ్రత చూపలేకపోతున్నారు. మానసిక రోగులకు, గుండె జబ్బులున్నవారికి మరీ ప్రమాదకరం. అధికారులు శబ్దకాలుష్యాన్ని అరికట్టాలి. శబ్దకాలుష్య నివారణలో అందరూ భాగస్వాములు కావాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపలి

## కృషి చేయాలి

రామప్పకి యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేసినట్టే వెయ్యి స్తంభాల గుడికి కూడా యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేయాలి. కాకతీయ రాజు రుద్రదేవుడు తన స్వతంత్రను ప్రకటించుకోవడానికి గుర్తుగా వేసిన హనుమకొండ శాసనం, కట్టిన రుద్రేశ్వర ఆలయం తెలంగాణ చారిత్రక ఆస్తి కాబట్టి యునెస్కో గుర్తింపు వల్ల మన చరిత్ర విశ్వవ్యాప్తంగా మారి ఎక్కువ మంది పర్యాటకులను కూడా ఆకర్షించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. అది మాత్రమే కాదు ఓరుగల్లు కోట కూడా అందుకు అర్హమైనదే.

-భారత అవినాష్, జనగామ

## రక్షణ కల్పించాలి

చదువుల కోసం ఉన్న ఊరిని వదిలి వచ్చి వసతి గృహాల్లోఉంటున్నఅమ్మాయిలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అమ్మాయిలు ఉంటున్న వసతి గృహంలోకి అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందులో ఉండే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అలాగే ఇటువంటి సంఘటనలు జరిగితేకానీ ప్రభుత్వం సమస్య పరిష్కారానికిసరైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. కావునా ఇకనైనా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, వసతి గృహాల్లో రక్షణ సదుపాయాలు మెరుగుపరచాలి.

-కె.ఆదిత్య, హైదరాబాద్

## నమ్మినవారికే ఓటు వేయండి

ఎన్నికలకాలం. తెల్లారకముందే వినపడుతున్న మైకుల శబ్దాల్లో తమ నాయకుల గొప్పతనాన్ని ప్రతినాయకులపై దూషణను వింటూనే నిద్ర లేస్తున్నాం. ప్రజల సమస్యల పరిష్కారాల వాగ్దానాలు వినపడుతున్నట్టు లేదు. పనిలేకుండా పాటల డిజి స్పీకర్ల గర్జింపులు, పాదయాత్రలతో పలకరింపులు, ఇవన్నీ మీ గుమ్మం గడప తొక్కి ఓటు కోసం మీ క్షేమాలు విచారిస్తున్నప్పుడు పొంగిపోకుండా, మీ మనసులో ఉన్న నాయకుల కోసం కుంగిపోకుండా రాష్ట్ర సంక్షేమం, విషయం కన్ఫ్యూజన్ లేకుండా గుర్తుచేయండి. మీ ఆలోచనలకు తగ్గ నాయకుడిని మీకు గుర్తించగలిగిన వానికి పార్టీతో పనిలేకుండా తప్పక ఓటు వేయండి. మనకెందుకులే అనుకుంటూ మనం నిద్రనటిస్తే గుక్కెడు నీళ్ల కోసం, పట్టెడన్నం కోసం కొత్తగా కొలువుదీరే ప్రభుత్వాల కోసం పడిగాపులు కాసే వాళ్లెంతోమంది శాశ్వత నిద్రలోకి జారుకుంటారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## కాంగ్రెస్ పార్టీలో కష్టజీవులెందరో

తాను చాయ్‌వాలానని చిన్నతనంలో గుజరాత్ రైల్వే స్టేషనులో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని ప్రధాని నరేంద్రమోడీ తరచు చెబుతుంటారు. ఇది ఎంతవరకు నిజమో తెలియదు. కాని పెద్ద సంసారాన్ని పోషించడానికి తండ్రి పడుతున్న కష్టాన్ని చూడలేక చిన్నతనంలో ఇంట్లోంచి వెళ్లిపోయి రైల్వే స్టేషన్ సమీపంలో బూట్‌పాలిష్ కూలి పనిచేసి రైల్వేస్టేషన్‌లో తినుబండారాలు అమ్ముతూ రాత్రింబవళ్లు అదే రైల్వేస్టేషను ఫ్లాట్‌ఫారమ్‌లో ఉన్న లైట్ల కింద చదువుకొని అక్కడే పడుకుని ఇలా ఎన్నో కష్టాలు పడి ఉన్నత స్థితికి వచ్చారు. లాయరుగా, జడ్జిగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవడమే కాక కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వశాఖలను కూడా సమర్థవంతంగా నిర్వహించిన వారు పి.శివశంకర్‌గారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## అవినీతిని అంతమొందించాలి

ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు బరి తెగించి ప్రజల నుండి ప్రభుత్వం ద్వారా తీసుకునే వేలాది రూపాయల వేతనాలు చాలక, మరీ కకృతికి, అత్యాశకుపోయి మామూళ్ల మత్తులో జోగాడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత సిగ్గుచేటైనా, జుగుప్సాకరమైన విషయం.

-బి.మధు బేతంచెర్ల, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు పిఎం శంకుస్థాపన

## ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని

**గురుగ్రామ్, మార్చి 11:** ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని హర్యానా సెక్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం గురుగ్రామ్‌లో ప్రారంభించారు. అలాగే దేశవ్యాప్తంగా 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఇవి ఏకంగా లక్షకోట్ల రూపాయల విలువైనవి. ఎనిమిది లైన్ల హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వే దేశంలోనే తొలి ఎలివేటేడ్ హేవే. ఈ రహదారి ఢిల్లీ-గురుగ్రామ్ మధ్య నేషనల్ హైవే 48పై ట్రాఫిక్‌ను తగ్గించి ప్రయాణాన్ని సులభతరం చేయనుంది. 19 కిలో మీటర్ల పొడవున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వేను రూ. 4,100కోట్లతో నిర్మించారు. ఎక్స్‌ప్రెస్‌వే మొత్తం రూ. 10,000కోట్లతో నిర్మిస్తుండగా హర్యానా విభాగంలో రెండు ప్యాకేజీలు ఉన్నాయి. ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి ఆర్‌ఒబి (10.2కి.మీ),బసాయి ఆర్‌ఒబినుంచి ఖేర్కి దౌలా (క్లోవర్‌లీఫ్ ఇంటర్‌చేంజ్) (8.7 కి.మీ) వరకు.

**మహిళా శక్తి అభివృద్ధిలో కొత్త అధ్యాయానికి లిఖిస్తా: ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ :** తాను మూడోసారి ప్రధానమంత్రిగా గెలిస్తే దేశంలో మహిళల అభ్యున్నతికి కొత్త అధ్యాయాన్ని లిఖిస్తానని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సశక్త్ నారీ-వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏ



సమాజం అయితే మహిళల అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తుందో ఆ సమాజం వృద్ధి చెందుతుందని తాను నమ్ముతానని అన్నారు. తమ ప్రభుత్వం వనితల కోసం అమలుచేసిన కేంద్ర ప్రభుత్వపథకాలను ఉదహరించారు. కార్యక్రమంలో భాగంగా స్వయంసహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి) బ్యాంకు రుణాలుగా దాదాపు రూ. 8,000 కోట్లను మోడీ పంపిణీ చేశారు. రాబోయేలోక్‌సభ ఎన్నికల్లోఅధికారాన్ని నిలుపుకోగలమన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ. 8 లక్షల కోట్లకుపైగా నగదును మహిళలకు పంపిణీ చేశామని ప్రధాని మోడీ తెలిపారు. ఇప్పటివరకు కోటి మంది స్త్రీలు లఖపతి దీదీలుగా మారారని ఆయన అన్నారు. మహిళలకు చిన్న సహాయం చేసినా వారు తిరిగి ఇతరులకు సహాయం చేస్తారనే విషయం తన అనుభవం ద్వారా తెలుసుకున్నానన్నారు. తమ కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించే రాజకీయ నాయకులు దీనిని ఎప్పటికీ అర్థం చేసుకోలేరని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చేవి కావని తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో పథకాలను చేపట్టిందని తెలిపారు. మహిళలు గౌరవంగా జీవించడానికి వారికి మరుగుదొడ్లు ఏర్పాటుచేయడం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం గురించి అవగాహన కల్పించడం, వంట చెరుకు పొగ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించడం వంటి మహిళల సమస్యల గురించి మాట్లాడిన మొదటి ప్రధాని తానే అని మోడీ పేర్కొన్నారు. ఇలా చేసినందుకు కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు నాడు తనను ఎగతాళి చేశాయని, అవమానించాయని గుర్తు చేసుకున్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వారి పని గురించి అడిగి తెలుసుకున్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ మద్దతుతో విజయం సాధించిన, స్వయం సహాయక బృందాల అభ్యున్నతికి సహకరిస్తున్న 'లఖపతి దీదీ'లను మోడీ సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలకు కోసమే డ్రోన్‌లను ఆపరేట్ చేయడానికి ఎంపికైన 1,000 మంది 'నమో డ్రోన్ దీదీస్' మహిళలకు వాటిని అందజేశారు.

# ఆస్కార్ వేదికపై పరువు పోగొట్టుకున్న ట్రంప్



**న్యూఢిల్లీ, మార్చి 11:** ఆస్కార్ అవార్డుల వేదికపై డొనాల్డ్ ట్రంప్ నవ్వుల పాలయ్యారు. ఈ వేడుకల వ్యాఖ్యాతను ఉద్దేశించి ఆయన పోస్టు చేసిన గంటలోనే ప్రతిస్పందన వచ్చింది. అవార్డుల ప్రదానోత్సవంపై ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. దీనిలో వ్యాఖ్యాత జిమ్మీను విమర్శించారు. ఈ విషయం వేడుకలు జరుగుతుండగానే అతడి దృష్టికి వచ్చింది. ఇక ఉత్తమ సినిమా అవార్డు ప్రకటించే సమయంలో జిమ్మీప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడే తన పనితీరుపై ఓ సమీక్ష అందిందని పేర్కొన్నాడు. ట్రంప్ పేరు చెప్పకుండా సోషల్ మీడియా పోస్టును చదువుతూ 'ఆస్కార్ వేడుకల్లో జిమ్మీని మించిన చెత్త హోస్ట్ ఎవరూ లేరు. సాధారణ స్థాయి కంటే తక్కువ వ్యక్తి తనకు సాధ్యంకాని దాన్ని ప్రయత్నిస్తున్నట్లు ఉంది. అది ఎప్పటికీ జరగదు. ముందు అతడిని తొలగించి ఎవరైనా చౌకబారు వ్యక్తితో భర్తీ చేయండి అతడు కూడా వేదికను బలంగా చేయగలడు. బ్లా.. బ్లా.. బ్లా.. అని ' రాసుకొచ్చారని పేర్కొన్నాడు. ఇక దీనికి సమాధానంగా కిమ్మెల్ స్పందిస్తూ మీరు ఆ పోస్టును ఏ మాజీ అధ్యక్షుడు ట్రూత్ సోషల్లో రాసి ఉంటారో ఊహించగలరని అతిథులతో అన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని వీక్షించినందుకు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆ తర్వాత ' మీ జైలు గడువు ఇంకా ముగియలేదా?' అని వెటకారంగా ప్రశ్నించాడు. ఈ మాటకు అక్కడున్న ప్రేక్షకులు గొల్లున నవ్వారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే నాలుగు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. వాటికి సంబంధించిన విచారణలు కూడా వేగంగా జరుగుతున్నాయి. మరోవైపు ట్రంప్ 2024 ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

## సిఎం యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేక్ విడియో వైరల్..

**లక్నో, మార్చి 11:** సమాజానికి ముప్పుగా మారుతున్న డీప్‌ఫేస్ విడియోలు, ఫోటోల కట్టడికి కేంద్రం చర్యలు చేపడుతున్నా వీటి బెడద మాత్రం తప్పడం లేదు. మార్ఫింగ్ విడియోలను ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. తాజాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేస్ విడియో నెట్టింట వైరల్‌గా మారింది. డయాబెటిక్ ఔషధానికి ప్రచారం చేస్తున్నట్లు అందులో ఉంది. మధుమేహ బాధితులు ఔషధాన్ని కొనుగోలు చేయాలంటూ ఆదిత్యనాథ్ ప్రోత్సహిస్తున్నట్లు కేటుగాళ్లు ఈ విడియోను సృష్టించారు. ఓ న్యూస్ ఛానల్ క్లిప్‌లో ఆయన మాట్లాడుతున్నట్లుగా ఉంది.



హజ్రత్‌సింగ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నకిలీ విడియోలు వైరల్‌గా మారిన విషయం విదితమే. వారు బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రచారం చేస్తున్నట్లు మార్ఫింగ్ చేశారు. తీవ్ర ముప్పుగా మారుతున్న నకిలీ సమాచార వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని గుర్తించి వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులను కేంద్రం ఆదేశించింది.

# ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకు కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మార్చి 11:** సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషనర్ల నియామకం కొత్త వివాదానికి తెరలేపింది. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని కమిటీ వీరిని ఎంపిక చేయనుంది. అయితే దీన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2023లో నాటి తీర్పును అనుసరించి ఈ నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది. ప్రధాని మోడీ, కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ప్రక్రియను సవాల్ చేస్తూ మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత జయా ఠాకుర్ సుప్రీంకోర్టు పిటిష్ దాఖలు చేశారు. ఈసీల నియామకాలపై 2023లో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అనుసరించి తాజాగా నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకు, ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) కలిసి సిఇసి, ఇసి నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో




అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే గతేడాది డిసెంబరులో కేంద్రం దీనిపై కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. ఎంపిక కమిటీలో సిజెఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్ర మంత్రిని చేర్చింది. ఈ కొత్త చట్టాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎంపిక కమిటీలో కేంద్రానికి ఎక్కువ అధికారం ఉంటే, ఈసీ స్వతంత్రతకు ముప్పు వాటిల్లితుందని ఆరోపించాయి. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై ఏప్రిల్‌లో విచారణ జరగనుంది.

## కరడుగట్టిన అల్ ఖైదా ఉగ్రవాది మృతి..

# అతడి తలపై రూ.40 కోట్ల రివార్డు

**వాషింగ్టన్, మార్చి 11:** ఉగ్రసంస్థ అల్-ఖైదా యెమెన్ శాఖ నాయకుడు ఖలీద్ అల్-బలర్ఫీ మృతి చెందినట్లు మిలిటెంట్ గ్రూప్ ప్రకటించింది. అతడి మృతికి గత కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. అల్-ఖైదా జెండాలో చుట్టి ఉన్న మృతదేహాన్ని చూపుతూ ఓ విడియో విడుదల చేసినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. అతని వయసు 40 యేళ్ల వరకు ఉంటుందని అంచనా. ఖలీద్ తలపై అమెరికా గతంలో దాదాపు రూ.40 కోట్ల రివార్డు ప్రకటించింది. అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకరమైన గ్రూపుగా యెమెన్ శాఖ అవతరించినట్లు చెబుతుంటారు. ఇకపై సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ నాయకత్వ బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఉగ్రసంస్థ తాజా విడియోలో వెల్లడించింది. పలుసార్లు అమెరికాపై దాడికి పిలుపునిచ్చిన కారణంతో అక్కడి ప్రభుత్వం ఇతడిపైనా దాదాపు రూ.50 కోట్ల రివార్డు ప్రకటించింది. అమెరికాలో ఓ వాణిజ్య విమానాన్ని పేల్చివేసేందుకు అల్ ఖైదా యెమెన్ శాఖ 2009లో విఫలయత్నం చేసింది. 2015లో ఫ్రాన్స్‌లో జరిగిన దాడులు తమ పనే అని ప్రకటించింది. అప్పటి నుంచి అమెరికా ఈ గ్రూప్‌ను అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణిస్తూ వస్తోంది. 2020లో అమెరికా డ్రోన్ దాడిలో ఈ ఉగ్రసంస్థ నాయకుడు ఖాసీం అల్-రిమీ హతమయ్యాడు. అతడి నాయకత్వంలోనే సౌదీలోని అమెరికా నావికాస్థావరంపై దాడి జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అమెరికన్ సైనికులు మరణించారు. అతడి మృతి తర్వాత ఖలీద్ అల్-బటర్ఫీ బాధ్యతలు తీసుకున్నాడు. సౌదీ అరేబియాలో పుట్టిపెరిగిన ఖలీద్ అల్-బటర్ఫీ 1999లో అఫ్ఘానిస్థాన్‌కు మకాం మార్చాడు. అక్కడ తాలిబన్లతో కలిసి అమెరికా సైన్యంపై దాడులకు పాల్పడ్డాడు.2010లో అల్ ఖైదాలోచేరాడు. యెమెన్‌లోని అబ్యాన్ ప్రావిన్స్ ఆక్రమణలో కీలక పాత్ర పోషించినట్లు అమెరికా తెలిపింది. 2020లోనే అతడు అగ్ర రాజ్య సైనికుల చేతికి చిక్కినట్లు వార్తలు వచ్చాయి.

# ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు భేష్

**శ్రీహరికోట (తడ), మార్చి 11 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి గత నెల 17న ప్రయోగించిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు ప్రారంభించింది. ఈ శాటిలైట్‌లోని ఆన్‌బోర్డులో ఆధునిక ఇమేజర్, సౌండర్ పేలోడ్ల ద్వారా భూమి యొక్క అందం చిత్రీకరించబడింది. ఈ ఉపగ్రహంలోని అత్యంత సాంకేతిక ఉపకరణాలు అద్భుతంగా పనిచేస్తున్నట్లు ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా షార్ నుంచి ఈ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం అందిన మొట్టమొదటి డేటా భారతీయ శాస్త్రవేత్తలకు మిరియోలాజికల్ అధ్యయనాలు, వాతావరణ సూచనలతో పాటు వాతావరణ డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడానికి కీలకమైన ఇన్‌పుట్‌గా ఉపయోగపడుతుందని ఇస్రో సోమవారం ఎక్స్‌లో పేర్కొంది. గతంలోను ఇన్‌శాట్ తరహా సమాచార, వాతావరణ అధ్యయనాలకు శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఉపగ్రహాలు భూకేంద్రాలకు ఇప్పటికీ సమాచారం అందిస్తూనే ఉన్నాయి. అయితే సరికొత్త సాంకేతిక విప్లవం ఈ ఇన్‌శాట్ 3డిఎస్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అందడం మొదలుపెట్టింది.

**ముఖద్వారాల ప్రారంభం మళ్లీ వాయిదా:** శ్రీహరికోట సమీపంలో బంగాళాఖాతం, పులికాట్ సరస్సులు కలిసేచోట డ్రెడ్జింగ్ పనులకు మరోసారి అంతరాయం ఏర్పడింది. మంగళవారం పులికాట్ పూడిక తీత పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవం చేస్తారని ప్రకటించి ఉన్నారు. ఇందుకు సంబంధించి తడలో ఏర్పాట్లు కూడా మొదలయ్యాయి. అయితే సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం వాయిదా పడినట్లు స్థానిక అధికారులకు సమాచారం అందింది.



ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం తీసి పంపించిన భూమి

# 'ప్రథమ మహిళ'గా అధ్యక్షుడి కుమార్తె.. పాక్ కీలక నిర్ణయం

**ఇస్లామాబాద్, మార్చి 11:** పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) సహ చైర్మన్ ఆసిఫ్ అలీ జర్దారీ రెండోసారి దేశాధినేత పగ్గాలుచేపట్టారు. పాక్ 14వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ క్రమంలోనే దేశ ప్రథమ మహిళగా తన కుమార్తె 31 యేళ్ల ఆసిఫా భుట్టోను అధికారికంగా గుర్తిస్తూ ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు పాక్ మీడియా కథనాలు సోమవారం వెల్లడించాయి. సాధారణంగా దేశాధ్యక్షుడి సతీమణికి ప్రథమ మహిళ హోదా లభిస్తుంది. అయితే జర్దారీ భార్య, మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో 2007లో హత్యకు గురైన విషయం విదితమే. ఆ తర్వాత ఆయన మరో వివాహం చేసుకోలేదు. 2008-13 మధ్య తొలిసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో ప్రథమ మహిళ హోదాను ఖాళీగా ఉంచారు. ఈ క్రమంలోనే తాజా పదవీ కాలంలో ఈ హోదా చిన్న కుమార్తె ఆసిఫాకు ఇవ్వాలని జర్దారీ నిర్ణయించినట్లు కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఈ విషయంపై అధ్యక్షుడి పెద్ద కుమార్తె భక్తావర్ భుట్టో చేసిన పోస్ట్ ఈ కథనాలను మరింత బలపరుస్తోంది. 'కోర్టు విచారణలు, న్యాయపోరాటం దగ్గర్నుంచి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసే వరకు జర్దారీకి అన్ని వేళలా మా పాక్ ప్రథమ మహిళ ఆసిఫా వెన్నంటే నిలిచింది' అని ఆమె పోస్టు చేశారు. దీంతో పాక్ ప్రథమ మహిళగా ఆసిఫా భుట్టో ప్రకటన ఖాయమనే తెలుస్తోంది. 2020లో ఆమె తొలిసారిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అప్పటి నుంచి పిపిపి పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. జర్దారీ ప్రమాణస్వీకార కార్యక్రమానికీ ఆమె హాజరయ్యారు.



అధ్యక్షుడి జీవిత భాగస్వామి కాలం చేస్తే ఆయన కుమార్తెలు, సోదరీమణులు లేదా మేనకోడళ్లకు ప్రథమ మహిళ హోదా ఇవ్వడం కొన్ని దేశాల్లో అధికారికమే. అమెరికా మాజీ అధ్యక్షుడు ఆండ్రూ జాక్సన్ తన హయాంలో తన మేనకోడలు, ఎమ్లీ డోనెల్సన్‌ను దేశ ప్రథమ మహిళగా ప్రకటించారు. అగ్రరాజ్యంలో మరో ఇద్దరు మాజీ అధ్యక్షుడు చెస్టర్ ఆర్థర్, గ్రోవర్ క్లీవ్‌ల్యాండ్ తమ సోదరీమణులకు ఆ హోదా కల్పించారు.

# బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి ఎంపి రాహుల్ కాశ్వాన్



**జైపూర్, మార్చి 11:** రెండుసార్లు చురు నియోజకవర్గంనుంచి ఎంపిగా గెలిచిన షెకావత్‌ప్రాంత జాట్ నాయకుడు యువ లోక్‌సభ సభ్యుడు రాహుల్ కాశ్వాన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 47 ఏళ్ల కాశ్వాన్ 2.94 లక్షల ఓట్ల మార్జిన్‌తో 2014ఎన్నికల్లో గెలిచారు. చురు లోక్‌సభ నియోజకవర్గం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ మెజార్టీని ఆయన సాధించారు. తనతండ్రి రామ్‌సింగ్ కస్వాన్ తర్వాత ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 2019లో మరోసారిచురునియోజకవర్గంనుంచే కాశ్వాన్ ఎన్నికయ్యారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి రఫీక్ మాండేలియాపై సుమారు 3.34 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఢిల్లీనుంచి డిగ్రీ పొందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సేల్స్‌నుంచి డిప్లొమా కూడా తీసుకున్నారు. విద్యార్థి దశనుంచేక్రియాశీలక రాజకీయాల్లో ఎక్కువ పాల్గొనే రాహుల్ సొంతంగా వ్యాపార సంస్థను నెలకొల్పారు. కశ్వాన్ పూర్వీకులు చురు జిల్లాలోని కల్రి గ్రామానికి వలసవచ్చారు. హర్యానాలోని భివాని జిల్లా మాతాని తహసీల్‌లో ఉంది. నీలు కాశ్వాన్‌ను 2000వ సంవత్సరంలో వివాహం చేసుకున్న రాహుల్‌కు ఇద్దరు కుమారులున్నారు. కాశ్వాన్ తాత దీప్‌చంద్ కాశ్వాన్ స్వాతంత్ర్య సమరయోధులు. తల్లి కమలా కాశ్వాన్‌కూడా సాదుల్‌పూర్‌నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. చురుజిల్లాలో ఆయనకు మంచి పలుకుబడి ఉంది. సీనియర్ బిజెపినేత మాజీ సీఎం వసుంధరరాజేకు అత్యంత ఆప్తునిగా కొనసాగారు. రాజస్థాన్‌లో 15శాతం వాటాతో ఉన్న పవర్‌ఫుల్ జాట్ తెగకు చెందిననాయకుడిగా మంచి పేరుంది. రైతుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు చేసిన కుట్రలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. బిజెపికి ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎంపి పదవికి కూడారాజీనామాచేసారు. ఈసారి ఎన్నికల్లో కశ్వాన్‌కు పార్టీఇ టికెట్ ఇచ్చే ఉద్దేశ్యం లేదు. పారాలింపిక్స్ నక్రీడాకారుడు దేవేంద్ర ఝుఝూరియాకు చురు టికెట్ ఇస్తోంది. అందువల్లనే కాశ్వాన్ వెంటనే రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.

# ఐటి అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను సవాల్ చేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ,మార్చి 11:** ఆదాయపు పన్ను పెనాల్టి కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ హైకోర్టులో అప్పీలుచేసింది. పిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలన్న కాంగ్రెస్ విజ్ఞప్తికి హైకోర్టు అనుమతించింది. ఆదాయపు పన్ను అప్పిలేట్




ట్రిబ్యునల్ తమ అభ్యర్థనను తిరస్కరించడంపై స్టే ఇవ్వాలని కోరుతూ అప్పీలును ఇపుడు ఢిల్లీ కోర్టు విచారణ చేయనున్నది. 2018-19 సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను బకాయిలను జరిమానాతో సహా వసూలుకు ఐటి శాఖ నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే. సీనియర్ న్యాయవాది వివేక్ తంకా ఈ పిటిషన్‌ను దాఖలుచేసారు. చీఫ్‌జస్టిస్ మన్మోహన్; జస్టిస్ తుషార్‌రావ్ గేడెల బెంచ్‌పై పిటిషన్ విచారణకు వచ్చింది. గత వారంలోనే ఐటిఎటి కాంగ్రెస్ అప్పీలును తిరస్కరించింది. పన్ను రిటర్నుల్లో గతసంవత్సరాలకు సంబంధించి ఉన్న లోపాలు, అవకతవకలపై భారీ జరిమానాలు విధించింది. పార్టీ అంతకుముందు ఐటి ట్రిబ్యునల్ ఉత్తర్వులనుకూడా హైకోర్టులో సవాల్‌చేసింది. లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఉద్దేశ్యపూర్వకంగా ఐటిశాఖ వ్యవహరించిందని వాదించింది. అయితే కాంగ్రెస్ అప్పీలును ట్రిబ్యునల్ తిరసనకరించింది. 210 కోట్లు చెల్లించాలని జారీచేసిన ఆదాయపు పన్నుశాఖ నోటీసులపై స్టేవిధిం చేందుకు తిరస్కరించింది.

# బిజెపి 'చోర్ బజార్'ను నాశనం చేస్తాం శివసేన (యుటిబి) చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే

**ముంబై, మార్చి 11:** లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 'దొంగ మార్కెట్'ను నాశనం చేస్తామని శివసేన (యుటిబి) చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే అన్నారు. గతంలో తమ స్నేహాన్ని చూసిన బిజెపి ఇప్పుడు తమ ఎన్నికల గుర్తు అయిన కాగడ మంటల సెగ చూస్తుందని మండిపడ్డారు. ఆదివారం ముంబై సబర్బన్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఉద్ధవ్‌ఠాకరే మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎప్పుడూ ఏ ఉద్యమంలోనూ, పోరాటంలో పాల్గొనలేదని గుర్తు చేశారు. 'స్వాతంత్ర ఉద్యమంలో, సంయుక్త మహారాష్ట్ర పోరాటంలో లేదా మరాఠ్వాడా ముక్తి సంగ్రామంలో బిజెపి భాగం కాలేదు. దానికి లాక్కోవడమే తెలుసు. ఎన్నికల్లో బిజెపి 'చోర్‌బజార్'ను నాశనం చేస్తాం. బిజెపి మా స్నేహాన్ని చూసింది. ఇప్పుడు మన 'మషాల్' (ఎన్నికల చిహ్నం కాగడ) వేడిని చూస్తుంది' అని అన్నారు.




కాగా, బిజెపి అవినీతి కార్యక్రమాల్లో భాగం కావద్దని ముంబై పౌర అధికారులను ఉద్ధవ్‌ఠాకరే కోరారు. ముంబై వాయువ్య లోక్‌సభ స్థానం అభ్యర్థి అమోల్ కీర్తికర్ అని పునరుద్ఘాటించారు. మరోవైపు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన సిట్టింగ్ ఎంపి గజానన్ కీర్తికర్ కుమారుడు అమోల్‌ను అభ్యర్థిగా ఉద్ధవ్ ఠాకరే ప్రకటించడంపై 2019లో అక్కడి నుంచి పోటీ చేసి ఓడిన కాంగ్రెస్ నాయకుడు సంజయ్ నిరుపమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రధాని మోడీ 'అరుణాచల్' పర్యటనపై చైనా అక్కసు!

**బీజింగ్,మార్చి 11:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించడంపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. ఈ విషయమై భారత్‌తో దౌత్యపరంగా తమ నిరసనను తెలియజేసినట్లు సోమవారం వెల్లడించింది. 'జాంగ్‌నన్' ప్రాంతం తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు ..సరిహద్దు వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని డ్రాగన్ విదేశాంగ మంత్రి ప్రతినిధి వాంగ్‌వెన్‌బిన్ పేర్కొనడం గమనార్హం. అరుణాచల్‌ను చైనా 'జాంగనన్'గా పేర్కొంటోంది.జాంగ్‌నన్ ప్రాంతం చైనాలో భాగం. చట్ట విరుద్ధంగా ఏర్పాటుచేసిన అరుణాచల్‌ను మేం ఎన్నడూ గుర్తించలేదు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇరుదేశాల సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. జాంగ్‌నన్‌ను అభివృద్ధి చేసే హక్కు ఆ దేశానికి లేదు. ఇటువంటి చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత జటిలం చేస్తాయి. చైనా భారత్ సరిహద్దులోని తూర్పుప్రాంతంలో ఆ దేశ ప్రభుత్వాధినే పర్యటనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నాం. ఈ విషయమై 'మా నిరసనను తెలియజేశాం' అని వెన్‌బిన్ తెలిపారు. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు



సైనిక బలగాలను సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగమార్గాన్ని ప్రధాని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా అరుణాచల్ ప్రదేశ్‌లో నేతలు పర్యటించినప్పుడల్లా డ్రాగన్ అభ్యంతరం తెలుపుతోంది. అయితే ఈ రాష్ట్రం తమ అంతర్భాగమని భారత్ పలు మార్లు తేల్చిచెప్పింది. గతేడాది ఇక్కడి 11 ప్రాంతాలకు బీజింగ్ కొత్త పేర్లు పెట్టడాన్ని కూడా తీవ్రంగా ఖండించింది.

# ప్రాణం తీసిన టెస్లా కారు రివర్స్

**వాషింగ్టన్,మార్చి 11:** అమెరికాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. డ్రైవింగ్ మోడ్‌లో ఉండాల్సిన టెస్లా కారును పొరపాటున రివర్స్ మోడ్‌కు మార్చడంతో అది చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అమెరికా రిపబ్లికన్ పార్టీ సెనెటర్ మిట్చ్ మెకానెల్ బంధువు, ప్రముఖ షిప్పింగ్ కంపెనీ ఫార్‌మోస్ట్ గ్రూప్ సీఈఓ ఎంజెలా చావో (50) మృతి చెందారు. ఆమె మిత్రులతో కలిసి టెక్సాస్‌లోని ఆస్టిన్ సమీపంలో ఉన్న తన ప్రైవేటు అతిథి గృహానికి వెళ్లారు.



# కుమార్తె గొంతు కోసి చంపిన ప్రొఫెసర్.. ఆ తర్వాత ఆత్మహత్య

**చండిగఢ్,మార్చి 11:** యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయిన వ్యక్తి తన కుమార్తె గొంతుకోసి హత్యచేశాడు. ఆ తర్వాత అతను కూడా గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యూనివర్సిటీలోని ఆ ప్రొఫెసర్ ఆఫీస్‌లో ఇద్దరి మృతదేహాలను భార్య గుర్తించింది.హర్యానాలోని హిసార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది.35 ఏళ్ల సందీప్ గోయల్ 2016నుంచి హిసార్‌లోని లాలా లజపత్ రాయ్ యూనివర్సిటీ ఆఫ్ వెటర్నరీ అండ్ యూనిమల్ సైన్సెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 8ఏళ్ల కుమార్తెతో కలిస స్కూటర్‌పై రెడ్‌కు వెళ్తున్నట్లు భార్యకు చెప్పాడు. అయితే యూనివర్సిటీ తన కార్యాలయానికి కూతుర్ని తీసుకెళ్లాడు. అక్కడ సర్జికల్ బ్లేడ్‌తో ఆమె గొంతు కోసి చంపాడు. అనంతరం అదే బ్లేడ్‌తో తన గొంతుకోసుకని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, భర్త సందీప్,కుమార్తె ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య ఆందోళన చెందింది. యూనివర్సిటీకి వెళ్లి చూడగా వెటర్నరీ సర్జరీ, రేడియోలజీ విభాగం బయట సందీప్ స్కూటర్ కనిపించింది. అక్కడ గేటు మూసిఉండడంతో సెక్యూరిటీ గార్డును పిలిచింది. ఆఫీస్ గదిలోకి వెళ్లి చూడగా భర్త సందీప్, కుమార్తె రక్తం మడుగుల్లో మరణించి ఉన్నారు. దీంతో షాకైన భార్య పోలీసులకు సమాచారం ఇచ్చింది. మరోవైపు ప్రొఫెసర్ సందీప్ డిప్రెషన్‌లో ఉన్నట్లు సహోద్యోగులు చెప్పారని పోలీసులు తెలిపారు. డాక్టర్‌తో మాట్లాడి ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకుంటామని అన్నారు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. తండ్రి కుమార్తెల మృత దేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈసం ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలపై దాడులు అమానుషం



నర్సాపురం. ప్రభాతవార్త :అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం శ్రామిక మహిళ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు నరసాపురం మీరా స్మారక గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ అంగన్వాడి జిల్లా కార్యదర్శి డి కళ్యాణి పాల్గొని మాట్లాడారు పొగాకు పూర్ణ మాట్లాడుతూ మహిళల మీద దాడులు అత్యాచారాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయని రానున్న రోజుల్లో ఎన్నికలు వస్తున్నాయని మహిళలు చట్టాలు హక్కులు ఎవరైతే హామీలు ఇచ్చి అమలు చేస్తారు వారికే తమ మద్దతు అని అన్ని రంగాల్లో మహిళల సమస్యలు పరిష్కరించాలని కోరారు కళ్యాణి మాట్లాడుతూ ఉత్పత్తిలో సగభాగంగా ఉన్న మనం సమాజంలో సగభాగంగా ఉన్న మనం సమానత్వం మాత్రం మనకు లేదని తక్కువ కూలీతో మన ఎక్కువ శ్రమను దోచుకుంటున్నారని అడ్డుకోవలసిన ప్రభుత్వమే వేడుక చూస్తుందని 42 రోజుల అంగన్వాడీ సుదీర్ఘ సమ్మెకు కనీస వేతనం పెరగలేదని ఫ్యాక్టరీల్లో షాపుల్లో తక్కువ వేతనానికి మహిళలు శ్రమని దోచుకుంటున్నారని వాళ్ళ శ్రమకు తగ్గ ఫలితం కావాలని అప్పటి వరకు తమ పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు ఈ సభకు షేక్ బేగం అధ్యక్షత వహించారు అంగన్వాడి యూనియన్ తరపున నీలిమ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్పై ఏసీబీ దాడి

## - దొరికిన ఎస్. ఐ రైటర్
## - 25వేలుతో అదుపులోకి...



నర్సాపురం. ప్రభాతవార్త : నర్సాపురం టౌన్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ డి ఎస్ పి శ్రీహరిరాజు తన సిబ్బందితో మెరుపు దాడి చేసారు. 498 కేసుకు సంబంధించి సాగర్ అనే వ్యక్తి ని ఎస్ ఐ రైటర్ లు లంచం డిమాండ్ చెయ్యడంతో సాగర్ ఏసీబీ అధికారులను కలిసి విషయం చెప్పారు. దీనితో వారు వల పన్నారు. దానికి చిక్కి ఎస్ ఐ రైటర్ దొరికారు. ఎస్ ఐ తప్పించుకొనే ప్రయత్నం చేసినా ఫల్లించలేదు. 25వేలుతో పట్టుబడ్డారని డీఎస్పీ తెలిపారు. ఎస్ ఐ ప్రసాద్ రైటర్ నాగేశ్వరావు పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ప్రతి మహిళ లక్షాధికారి కావడమే సీఎం ఆశయం

## - శాసనసభ్యులు మేకావెంకట ప్రతాప్ అప్పారావు



ఆగిరిపల్లి మార్చి 11 ప్రభాతవార్త : స్థానిక ఉన్నత పరిషత్ పాఠశాల లో నాలుగవ విడత చేయూత చెక్కు పంపిణీ కార్యక్రమం సోమవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ మహిళల జీవితాలలో కాంతులు విరిజిమ్మాలని, సుస్థిరమైన ఆదాయం రావాలని ప్రతి మహిళ లక్షాధికారి కావాలనే ఆలోచనతో చేయూత పథకం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. మరొక్కసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయగలిగితే మన పథకాలన్నీ యథాతథంగా నిలబడతాయి అని సీఎం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అధిక సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం చేయూత చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనూష జడ్పిటిసి వీరబాబు ఎంపీడీవో పి శామ్యూల్ నూజివీడు ఏసి వై దుర్గా విజయ కుమారి ఏపీఎం బి రామకృష్ణ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పల్లగాని నరసింహారావు జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, పలువురు నాయకులు వివిధ గ్రామాల నుండి చేయూత లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అక్కచెల్లెమ్మలే ప్రచార సారధులు

## - గూడెం నియోజకవర్గాన్ని దుష్టశక్తుల నుండి కాపాడుకుందాం
## - వైయస్సార్ చేయూత సభలో డిప్యూటీ సీఎం కొట్టు



తాడేపల్లిగూడెం,మార్చి 11, ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వంలో జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించిన ప్రతి అక్క, చెల్లెమ్మ రేపు జరగబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరఫున, తన తరఫున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రచార సారధులని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బలుసులమ్మ గుడి వద్ద సోమవారం సాయంత్రం జరిగిన వైయస్సార్ చేయూత లబ్ధిదారుల నియోజకవర్గం స్థాయి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత నాలుగు సంవత్సరాలు పది నెలలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధిని సాధించింది అన్నారు. మహిళ చేతికి ఇచ్చే ప్రతి రూపాయి సద్వినియోగమై ఆ కుటుంబానికి ఉపయోగపడుతుందని సీఎం జగన్ గట్టిగా నమ్మి సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశారు అన్నారు. ఈ విధంగా ప్రతి కుటుంబంలోని ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించి మహిళా సాధికారతకు దోహదపడిందన్నారు. తన పిల్లలను చదివించుకోవడానికి అమ్మ ఒడి, డ్వాక్రా రుణ మాఫీ చేస్తూ వైయస్సార్ ఆసరా, 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వైయస్సార్ చేయూత... ఇలా అనేక సంక్షేమ పథకాల ద్వారా సీఎం జగన్ అక్క, చెల్లెమ్మలకు ఆర్థికంగా ఎంతో చేయూత నిచ్చారన్నారు. పథకాల ద్వారా ఆర్థిక లబ్ధి పొందిన ప్రతి అక్క, చెల్లెమ్మ తన కుటుంబంలో వారితో పాటు ఇరుగుపొరుగు వారికి, బంధువులకు, చుట్టుపక్కల పదిమందికి చెప్పి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయించేలా ప్రచార సారథులుగా పని చేయాలని మంత్రి కొట్టు పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే ఈ పథకాలు అమలు అవుతాయని ప్రతి మహిళ పదిమందికి చాటి చెప్పాలని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే ఈ పథకాలు కొనసాగుతాయని, మన కుటుంబాలు బాగుపడతాయని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో అయినా, ఏ ముఖ్యమంత్రి అయిన మహిళలకు ఆర్థిక లబ్ధి చేకూర్చిన వారు ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. ఆర్థిక స్వావలంబన తోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని సీఎం జగన్ చేసి నిరూపించారు అన్నారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలో తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రమంతా 14 నెలలపాటు 3648 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమై వారి కష్ట నష్టాలను స్వయంగా చూసి అడిగి తెలుసుకున్నారు అన్నారు. మహిళల కష్టాలు తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి వారి ఖాతాలోనే నేరుగా లక్షల రూపాయిలు జమ చేశారు అన్నారు. నేడు ప్రతి మహిళ జగనన్న సంక్షేమ పథకాలతో ఆర్థికంగా బలపడి గర్వంగా జీవిస్తుంది అన్నారు. తన కుటుంబానికి తాను ఎంతో అండగా ఉండగలుగుతుందన్నారు. మహిళలకు అటువంటి గౌరవం తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. 45 నుంచి 60 సంవత్సరాలు లోపు మహిళలకు వైయస్సార్ చేయూత కింద ప్రతి సంవత్సరం 18,500 ఆర్థిక సహాయం అందజేస్తానని సీఎం జగన్ చెబితే ఎక్కడి నుంచి తీసుకొచ్చి ఇస్తావ్ అంటూ చంద్రబాబు అవహేళనగా మాట్లాడాడని మంత్రి కొట్టు గుర్తు చేశారు. కానీ నేడు వరుసగా నాలుగేళ్ళ సీఎం జగన్ వైయస్సార్ చేయూతని అమలు చేసి చూపించారన్నారు.

# జనసేన - టీడీపీ - బీజేపీల కూటమిను గెలిపించుకుందాం



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం ఎన్నికే పల్లి గ్రామంలో జనంలోకి జనసేన రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం :జనంలోకి జనసేనలో పత్సమట్ల ధర్మరాజు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన -టీడీపీ -బీజేపీల కూటమిని గెలిపించుకొని రాష్ట్ర భవిష్యత్తును కాపాడదాం అని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏనికెపల్లి గ్రామంలో నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతలను, ప్రభుత్వ వైఫల్యలను ప్రజలకు వివరించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ 5సంవత్సరాల వైసీపీ పరిపాలనలో నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని అన్నారు. ప్రతిపక్షలపై కక్ష్య సాదింపు చర్యలకు పాల్పడుతున్న జగన్ రెడ్డిని గద్దె దించే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనలో విఫలమైందని అన్నారు. రాబోయేది జనసేన - టీడీపీ - బీజేపీల కూటమి ప్రభుత్వమే అని తెలిపారు గ్రామంలో మహిళలు, యువత ధర్మరాజు కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు,నిడమర్రు మండల అధ్యక్షులు నిమ్మల దొరబాబు,గ్రామ జనసేన నాయకులు వేల్పూరి నరేష్, జావ్వాది బాలాజీ,నియోజకవర్గం, మండల జనసేన నాయకులు, వీర మహిళలు, గ్రామ జనసైనికులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అంకితం కాటన్ పార్క్ - ఆహ్లాదంకి వ్యాయామానికి ఉపయోగం.







నరసాపురం. ప్రభాతవార్త : నరసాపురం పట్టణంలో నడిబొడ్డున అభివృద్ధి పరిచిన కాటన్ పార్కును నరసాపురం ప్రజలకు అంకితం చేస్తున్నా మని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు సోమవారం సాయంత్రం నరసాపురం పట్టణంలో రూ:3.39, కోట్లతో అభివృద్ధి పరిచిన మున్సిపల్ కాటన్ పార్కును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం నడిబొడ్డున ఎంతో సుందరంగా నిర్మించిన మున్సిపల్ కాటన్ పార్కును నరసాపురం పట్టణ ప్రజలకు అంకితం చేస్తున్నామన్నారు. గతంలో మూతపడ్డ ఈ పార్కు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇప్పటికే సెలవు దినాల్లో పట్టణ ప్రజలు పార్కులో సేదతీరుతున్నారని అన్నారు. పట్టణంలో సరైన ఆహ్లాదకరమైన ప్రాంతములు లేకపోవడం వలన ఉన్న నిరుపయోగంగా మారడం వలన ఈ పార్కును అభివృద్ధి చేసి ప్రజలకి అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. పిల్లలు పెద్దలు మానసిక వికాసానికి ఈ పార్కు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యాయాయము చేసుకునే విధంగా పరికరాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. బస్టాండ్ వైపు నుండి పార్కులో కి రావడానికి రూ:29, లక్షలతో నరసాపురం ప్రధాన కాలువపై కాలిబాట వంతెన నిర్మించడం జరిగిందన్నారు. పిల్లలకు పెద్దలకు ఉపయోగకరంగా రూ: 2, కోట్లతో జిల్లా గ్రంథాలయమును నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ పార్కును ఇంత సుందరంగా నిర్మించడానికి కారణమైన మున్సిపల్ కౌన్సిలర్లను, కమిషనర్ను ఆయన అభినందించారు. ముందుగా నరసాపురం కాటన్ పార్కు డిస్ప్లే లైటింగ్ను పార్కులో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి ఉమా బాల,మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, ఏఎంసీ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు వైయస్సార్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యంగా ఫిర్యాదు చేయండి పరిష్కరిస్తా :ఎస్ పి అజిత్



భీమవరం మార్చి 11 ప్రభాతవార్త :పోలీస్ స్పందనలో 20 ఫిర్యాదులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేస్తే, వాటిపై చట్టప్రకారం విచారణ జరిపి పరిష్కారం అందించడానికి పోలీసుశాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ డాక్టర్అజిత అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడారు"స్పందన" కార్యక్రమం లో 20ఫిర్యాదులు ఎస్ పి స్వయంగా తీసుకుని సంభంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. స్పందన కార్యక్రమం కు సూదురప్రాంతాలనుంచి వచ్చిన భాదితులకు ఎస్ పి అజిత భోజన ఏర్పాట్లు చేసారు. సందనలో అడిషనల్ ఎస్ పి భీమరావు బాధితుల తో మాట్లాడి సమస్యలడిగి తెలుసుకున్నారు.

# జంగారెడ్డిగూడెంలో పారిశుద్ధ్యం అధ్వానం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ రాబోయే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టామని మున్సిపల్ చైర్‌ఫర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశానికి చైర్‌పర్సన్ నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి) మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం విషయంలో శారిటనీ ఇన్‌స్పెక్టర్ సక్రమంగా పర్యవేక్షణ లేదని, ఎస్ఈకు పారిశుద్ధ్యం మెరుగుదలకు ఆదేశాలు ఇవ్వాలని చైర్‌పర్సన్‌ను కోరారు. సచివాలయ కార్యదర్శిలు కూడా ఆలస్యంగా విధులు నిర్వహణ చేస్తున్నారని ఆరోపించారు. కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, తన వార్డులో వీధి లైట్లు సక్రమంగా వెలగడం లేదని, కుక్కల బెడద తీవ్రంగా ఉందన్నారు. 21వ వార్డు కౌన్సిలంర్ కంచర్ల గీత కుమారి మాట్లాడుతూ తన వార్డులోని రమాదేవి ఆసుపత్రి రోడ్డు నిర్మాణానికి తవ్వేసారని, రోడ్డు నిర్మాణం జరగలేదని విమర్శించారు. కనీసం ప్రమాదకరంగా ఉన్న ఇనుమ కరెంటు స్తంభాన్ని కూడా తొలగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ పాఠశాల వద్ద డ్రెయిన్ నిర్మాణానికి రూ. 1లక్ష మంజూరు చేయించమని కోరినా నేటి వరకు ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. నేకూరి కిషోర్ మాట్లాడుతూ ఎస్సీ వార్డుల్లో ఏ ఇంటకి సొంతంగా బోర్లుండవని, మున్సిపల్ వాటర్‌పైనే ప్రనజలు ఆధారపడ్డారని, పాడైపోయిన వాల్వును బాగు చేయించడానికి మూడ్రోజులు పట్టడం దారుణమని, విమర్శించారు. అవసరమైతే అదనంగా సిబ్బందిని నియమించాలని సూచించారు. 1వ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ కనీసం తన వార్డులో చెత్తను ఎత్తడానికి ఒక రిక్షాను కేటాయించలేదని ఆరోపించారు.

# సీఎం జగన్, ఎమ్మెల్యే కు పరిపాలనపై కనీస పరిజ్ఞానం లేదు

## మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, మార్చి-11, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు శ్రీ రంగనాథరాజుకు పరిపాలనపై కనీస పరిజ్ఞానం లేదని ఆచంట బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల సమీపిస్తుండగా అధికార పార్టీ వైసిపి కుయత్తులకు పాల్పడుతుందని అన్నారు. వాలంటీర్లతో అక్రమంగా సర్వే చేస్తున్నారని, జగనన్నే మళ్ళీ రావాలని బయోమెట్రిక్ లు వెయ్యాలంటూ హుకుం జారీ చేయటం దుర్మార్గమని అన్నారు. పేదవాడికి ఇచ్చిన పట్టా భూమికి దారి లేదని ఇల్లు నిర్మించుకునేందుకు ముడి సరుకులు తరలించడానికి రెండు లక్షల ఖర్చు అవుతుందని లబ్ధిదారులు వాపోతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రాక్షస పాలన ప్రజల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. అధికార దాహం, ధన అహంకారంతో పోలీసులను పెట్టి ప్రశ్నించే ప్రజలను కేసులు నమోదు చేసి భయపెడుతున్నారని విచారణ వ్యక్తం చేశారు. ఇసుక దందా, ల్యాండ్ మాఫియా, మద్యం మాఫియా తో కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షులు పిల్లి సత్తిరాజు, నియోజకవర్గ పరిశీలికలు రుద్రరాజు వెంకటరామరాజు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వెలగల బులిరామరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కార్యదర్శులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, గూడూరి మురళీమోహన్, జనసేన మండల అధ్యక్షులు కోయా వెంకట కార్తీక్, ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఖర్చు పరిమితికి మించకూడదు : డిఆర్ఓ

## -నగదు లావాదేవీలపై ప్రత్యేక నిఘా అవసరం



ప్రభాతవార్త-ఏలూరు : ఎన్నికల ఖర్చుపై రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, మార్గదర్శకాలు, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రవర్తన నియమావళి పాటించేలా వ్యయ పరిశీలకులు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి. పుష్పమణి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం ఏఈవోలు, అకౌంటింగ్ టీమ్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో డి. పుష్పమణి మాట్లాడుతూ ఎన్నికల్లో వీడియో సర్వెలెన్స్ టీంలు (వివిఎస్టీ), వీడియో వీవింగ్ టీం (వివిటీ), ఫ్లయింగ్ స్క్వాడ్ (ఎఫ్ఎస్), స్టాటిక్ సర్వేలెన్స్ టీంలు (ఎస్ఎస్ టి), మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి), అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్ (ఏఈవో), ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్ తో అకౌంటింగ్ టీం సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు పరిమితికి మించకుండా చూడాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు పరిమితికి మించకుండా చూడాలని ఎన్నికల వ్యయ పరిశీలక బృంద అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 95 లక్షల రూపాయలు, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 40 లక్షల రూపాయలు అభ్యర్థులు వ్యయ ఖర్చు చేయాలని ఎన్నికల కమీషన్ సూచించడం జరిగిందని, అందుకు లోబడి అభ్యర్థుల వ్యయ ఖర్చు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు అనధికారికంగా, లోపాయికారీగా చేస్తున్న వ్యయ ఖర్చు వివరాలు పర్యవేక్షిస్తూ చెప్పిన పరిమితులకు మించి ఖర్చు చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం అధికారులపై ఉందన్నారు. అభ్యర్థుల అందరి వివరాలు అధికారులతో ఉండాలని, ప్రతి అంశంపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎక్స్పెండిచర్ సున్నితమైన నియోజకవర్గాలలో మరింత జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో అకౌంట్స్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల విధులపై ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం ఏఈవోలు మరియు అకౌంటింగ్ అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ప్రతిరోజు రిపోర్టు ఎలా ఏ ఫార్మేట్ లో పంపించాలి, ఆర్డీ ఎన్ని రోజులకు ఒకసారి తనిఖీ చేస్తారు, తదితర అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఒకసారి ఎన్నికల విధులు కేటాయించిన తర్వాత వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే నోడల్ అధికారులతో సంప్రదించాలన్నారు. అభ్యర్థులు ఎవరు, వారి వ్యయ ఖర్చులు ఎలా ఉన్నాయి అనేది పరిశీలించాలన్నారు. ఎన్నికల సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనర్ ఎం.చక్రపాణి మాట్లాడుతూ చట్టపరమైన నిబంధనల ఆధారంగా ఎన్నికల వ్యయాన్ని వర్గీకరించారని వివరించారు. బహిరంగ సమావేశాలు, పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, తదితర చట్టపరమైన వ్యయం పరిధిలోకి నగదు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రలోభపెట్టే ఉద్దేశ్యంతో ఏదైన వస్తువుల పంపిణీ అక్రమ వ్యయంలోకి వస్తాయన్నారు. మీడియా సర్టిఫికేషన్ మానటరింగ్ కమిటీ సభ్యులు కె.బాబ్జి ఎన్నికల వ్యయ పరిశీలక బృందాలు నిర్వర్తించాల్సిన వివిధ అంశాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఏలూరు ఆర్డీఓ ఎన్ఎస్.కె.ఖాజావలి, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్, జిల్లా ఖజానా అధికారి టి.కృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ముక్కంటి కె.బాబ్జి, ఎంసిఎంసి సభ్యులు ఎ.ఆలీఖాన్, లోకల్ ఫండ్ జిల్లా కోపరేటివ్ ఆడిట్, తదితర అధికారులు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవోలు మరియు అకౌంటింగ్ టీమ్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంబనే మహిళలకు ఆధారం

## - 26లక్షలమందికి 20వేల కోట్లు - రుస్తుం బాధ సభలో ముదునూరి





నరసాపురం రూరల్. ప్రభాతవార్త: వైయస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలు మరింత ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పేర్కొన్నారు నరసాపురం నియోజకవర్గ స్థాయిలో సోమవారం రుస్తుం బాద సెవెంత్ డే కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన నాలుగో విడత వైయస్సార్ చేయూత కార్యక్రమంనకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోరి వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 సంవత్సరముల నుండి 60 సంవత్సరాల మధ్య వయసు గల మహిళలు స్థితిగతులు మార్చేందుకు 26, లక్షల మందికి రూ:20, వేల కోట్లు ఎక్కువ లబ్ధి పొందేది వైయస్సార్ చేయూత పథకం అన్నారు. ప్రతి మహిళ ప్రయోజనం పొంది కుటుంబాన్ని ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మహిళల చేతుల్లో డబ్బు పెడితే అది పూర్తిగా వారి కుటుంబం కోసం కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కోసం ఉపయోగిస్తారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన అన్నారు. చేయూత పథకం ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని మంచి లాభాలు గడించాలన్నారు. నియోజకవర్గంలో ఒక్క నాలుగో విడత చేయూత పథకం కింద 9714 మంది మహిళలకు రూ:18.24, కోట్లు మొత్తం నాలుగు విడతలు కలిపి31473 మంది మహిళలకు. రూ70.02 కోట్లు లబ్ధి పొందారు అన్నారు. ఏడవ తేదీన అనకాపల్లి జిల్లా పిసినికాడలో జరిగిన బహిరంగ సభ నుండి రాష్ట్రవ్యాప్తంగా నాలుగో విడత వైయస్సార్ చేయూత పథకమును 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల మహిళలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు వడిలా బటన్ నొక్కి ప్రారంభించడం జరిగిందన్నారు. ఒక్కో మహిళలకు రూ: 18,750, చొప్పున నాలుగు విడతల్లో రూ: 75,వేలు లబ్ది చేకూరింది అన్నారు. తమ ఐదేళ్ల పాలనలో అక్క చెల్లెమ్మల వార్షిక సాధికారత లక్ష్యంగా ముందడుగు వేశామని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల ఈ ప్రభుత్వానికి పాలను మార్పు తీసుకొచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మంది కి మహిళలకు అన్ని హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చేసి ఇళ్ల పట్టాలను అందిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో 70 వేల కుటుంబాలు వారు రూ:2.50 లక్షలు ప్రభుత్వ పథకాల రూపంలో లబ్ధి పొందినారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ ఇన్చార్జ్ గూడూరి ఉమాబాల మాట్లాడుతూ మహిళల స్థితిగతులను మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అన్నారు. ఆరోగ్య శ్రీ పథకమును రూ: 5 లక్షల నుండి రూ:25 లక్షలకు పెంచి తండ్రి మించిన తనయుడు అయ్యారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, ఎంపీపీ చైర్మన్ పెంద్ర వీరన్న, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి ఒక్క రాధాకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ జాన్ కెనడి, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, లేస్ పార్క్ అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి,సమైక్య ప్రెసిడెంట్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు గ్రామ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు,

# గొంది గ్రామంలో బీసీ కమ్యూనిటీ భవనం ప్రారంభం



నరసాపురం రూరల్. ప్రభాతవార్త :అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పాలన జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు సోమవారం నరసాపురం మండలంగొంది గ్రామంలో రూ:15 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం నాకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్పు ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పరిపాలన జరుగుతుందని అన్నారు . మౌలిక సదుపాయాలు కొరకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజల కోరిక మేరకు రూ:15, లక్షలు నిధులు కేటాయించి కమ్యూనిటీ భవనం నిర్మించడం జరిగిందన్నారు. గ్రామస్తులు చిన్న చిన్న శుభకార్యములకు చేసుకొనుటకు స్వయం సహాయక సంఘాలు మీటింగులు జరుపు కొనుటకు భవనం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. 412గడప ఉన్న ఈ గ్రామంలో జరిగిన ఐదు సంవత్సరాల కాలంలో రూ:8.50, కోట్లు సంక్షేమం కార్యక్రమాలకు, రూ:2.35, కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. నరసాపురం పాలకొల్లు ప్రధాన రహదారి నుండి చిట్టవరం గొంది ఆర్ అండ్ బి రోడ్డును నిర్మించడం జరిగిందన్నారు. వాలంటీర్లు వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అందిస్తున్న ఫలాలను,పెన్షన్ రేషన్ బియ్యం ఇంటి వద్దకే తీసుకువచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. కుళాయిల ద్వారా రా వాటరు సప్లై చేస్తున్నారని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులను పిలిపించి స్వచ్ఛమైన మంచినీరు సప్లై చేయాలని ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు. వేసవిలో ఎటువంటి త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవటం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ మద్దాల శ్రీకృష్ణాంజనేయులు, కవూరు ధర్మారావు, కవూరు శ్రీనివాసులు, యర్రంశెట్టి శ్రీనివాసులు, అంగాడి ధర్మారావు, పెదపాటి శ్రీను, మోకా కృష్ణ, పెదపాటి రమేష్, యర్రంశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# బయనేరు శివాలయం వద్ద విగ్రహ ప్రతిష్ఠ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం బయనేరు వాగు ఒడ్డున ఉన్న బయనేరు శివాలయంలో ఈ నెల 14 నుంచి 16వ తేది వరకు శ్రీఉమారామలింగేశ్వరస్వామివారి శిఖర, యంత్ర, ధ్వజ, విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు జరగనున్నాయని ఆలయ కమిటి నిర్వాహకులు మేకా సింహాద్రి తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో మేకా సింహాద్రి, ఆలయ అర్చకులు మేడూరి సాంబశివప్రసాద్ శర్మ విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. గురు, శుక్ర, శనివారాల్లో జరిగే పూజా కార్యక్రమాలను వివరిస్తూ 16న ఉదయం 8.05 గంటలకు శ్రీఉమారామలింగేశ్వరస్వామి వారి దివ్య యంత్ర ధ్వజశిఖర ప్రతిష్టాపన తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అదే రోజు భక్తులకు మహాన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.

# జనంలోకి జనసేన



నిడమర్రు ప్రభాతవార్త : రాష్ట్రానికి సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళు జనంలోకి జనసేన కార్యక్రమంలో పత్సమట్ల ధర్మరాజు తెలుగుదేశం పార్టీల ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా చేస్తామని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉంగుటూరు మండలం నల్లమాడు %డ% రామచంద్రపురం గ్రామాలలో నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వారి యొక్క స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ధర్మరాజు నల్లమడు గ్రామ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఇంటింటికి గడపగడపకు వెళ్లి వారి యొక్క సమస్యలను తెలుసుకొని గ్రామంలో తిరిగారు అనంతరం రామచంద్రపురం గ్రామంలో ఇంటింటి పర్యటన చేశారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన జగన్ రెడ్డి అభివృద్ధి మాత్రం ఏ మాత్రం చెయ్యలేదని మండిపడ్డారు. రాష్ట్రానికి ఆదాయ వనరులు సమాకూర్చే దిశగా పని చేయలేని అసమర్థుడు ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు జనసేన – తెలుగుదేశం పార్టీల ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా చేస్తామని రెండు అంశాలు రాష్ట్రానికి, ప్రజలకు రెండు కళ్ళు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, మండలాల అధ్యక్షులు,నల్లమాడు %డ% రామచంద్రపురం జనసేన నాయకులు టీడీపీ నాయకులు,నియోజకవర్గం, మండల జనసేన నాయకులు, వీర మహిళలు, గ్రామ జనసైనికులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజేశ్వరి దేవస్థానంలో అన్న సమారాధన



నిడమర్రు ప్రభత వార్త : నిడమర్రు మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి న ఆలయ అర్చకులు రుద్రపాక రాజేశ్వర శర్మ అనంతరం శ్రీ రాజేశ్వరి దేవస్థానం ఆఖండ అన్న సమారాధన సుమారు 3,500 మంది భక్తులు స్వామివారి అన్న ప్రసాదములు స్వీకరించారు ఆలయ చైర్మన్ నిడమర్తి రామకృష్ణ తన కుటుంబ సభ్యులతో అన్న సమారాధన స్వీకరించారు గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు వెలిశెట్టి మురళి తెలియజేశారు పెళ్లి భోజనాన్ని కల్పించే విధంగా పలు రకాల స్వీట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది చుట్టుపక్కల గ్రామాలు మందలపర్రు అడవి కొలను నాగలమిల్లి పెదనాంద్రుకొలను గుణపర్రు స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించుటకు రావడం జరిగిందని మురళి తెలియజేశారు

# పోషకాహారం తోనే ఆరోగ్యం



అత్తిలి – మార్చి 11( ప్రభాత వార్త ):బాలికలకు , గర్భిణీలకు , బాలింతలకు పోషకాహారం ఎంతో ఉపయోగపడుతుందని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం. శ్రీదేవి అన్నారు. తిరుపతిపురం సెక్టార్ పరిధిలో ని బల్లిపాడు గ్రామంలో పోషక పట్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. మిల్లెట్స్ ఉపయోగాలు , ఆకు కూరల వల్ల ప్రయోజనాలు తెలియజేసారు. మహిళా పోలీస్ ఎం. స్వప్నశ్రీ అంగన్వాడీ కార్యకర్త డి. నరస వేణి ఏ ఎన్ ఎం . జి. వీరలక్ష్మి , ఆశా వర్కర్ పి సుగుణ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# అక్రమ మద్యం బాటిళ్లు కల్గిన వ్యక్తులు అరెస్ట్.



అత్తిలి – మార్చి 11( ప్రభాత వార్త ): పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా దిగుమతి చేసుకున్న 260 మద్యం బాటిళ్లు, కారు, ఆటో స్వాధీనం చేసుకున్నట్లు తాడేపల్లిగూడెం డిఎస్పి మూర్తి, తణుకు సీఐ నాగరాజు తెలిపారు. తణుకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉండ్రాజవరం మండలం కర్రా వారి సావరం గ్రామానికి బోయిన బాలాజీ, రాజమహేంద్రవరంకు చెందిన తుమ్మల రాధాకృష్ణ గిరీష్ కుమార్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇజ్జాడ పాపి నాయుడు, మాకా రాజేష్, గంద్రోరోతు ఏసుబాబు పరారీలో ఉన్నట్లు తెలిపారు.నిందితులను కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి. రిమాండ్ విధించారు ఈ కేసు లో సహకరించిన ఎస్సై కె.శ్రీనివాస్, కానిస్టేబుళ్లు జి.శ్రీనివాస్, టి.రవి, షేక్ అక్బర్ లాల్, ప్రసాద్, వెలగేశ్వరరావు, శివాజీ, మురళిలను డిఎస్పి మూర్తి, సీఐ నాగరాజు.అభినందించారు.

# చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా టీడీపీలో చేరనున్నారా ?

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా త్వరలో టీడీపీలో చేరనున్నారని సోమవారం ప్రభాతవార్తకు అందిన విశ్వసనీయ సమాచారం. చింతలపూడి నియోజకవర్గం నుంచి సీఎం జగన్మోహన్‌రెడ్డి తిరిగి ఎలాజీకు పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఆయన గత కొద్ది నెలల నుంచి పార్టీ కార్యక్రమాలకు పార్టీ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. టీడీపీ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చినట్లుగా తెలుస్తోంది. రెండ్రోజుల్లో భవిష్యత్ కార్యాచరణకు క్లారిటీ ఎమ్మెల్యే ఎలీజా ఇవ్వనున్నారని సమాచారం. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి సముచిత స్థానం ఇస్తామని టీడీపీ అధిష్టానం హామీనిచ్చినట్లు సమాచారం. పార్టీ పెద్దలతో



సంప్రదింపులు, ఎమ్మెల్యే ఎలీజా టీడీపీలో జాయిన్ అయితే టీడీపీ అభ్యర్థికి 50వేలు మెజార్టీతో సునాయాసంగా గెలుపొందే అవకాశాలు అధికంగా ఉన్నాయని టీడీపీ శ్రేణులు ఊహిస్తున్నాయి. ఈ నెల 13న జంగారడెడ్డిగూడెంలో జరిగే కాంగ్రెస్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసీపీలో ఎం.పీ మిథున్‌రెడ్డి సమక్షంలో చేరే సమావేశంలో ఎమ్మెల్యే ఎలీజా పాల్గొంటారా ? అనేది కూడా సందేహంగానే ఉంది. ఆ రోజునే ఆయన టీడీపీలో ఎమ్మెల్యే ఎలీజా చేరడం ఖరారైనట్లు ప్రభాతవార్తకు అందినసమాచారం. రాబోయే రోజుల్లో ఏ రాజకీయ పరిణామాలు జరగనున్నాయో...?

# నివాస భూములు హక్కులు కల్పించాలి




నిడమర్రు ప్రభాతవార్త :నివాస భూములు హక్కు కల్పించాలని నిడమర్రు మండలం. సిపిఎం పార్టీ మండల కన్వీనర్ నారపల్లి రమణారావు మాట్లాడుతూ.పత్తేపురం గ్రామంలో1955 నుండి. 2019 వరకు. రిజిస్ట్రేషన్ జరుపుకున్నామని. గత 70 ఏళ్లగాఇల్లు స్థలాలు కొన్ని రిజిస్ట్రేషన్ చేసుకుని ఇల్లు నిర్మాణాలు చేసుకొని. జీవిస్తున్న. 20 నివాస ప్రాంత భూములు. 2020 సంవత్సరం నుండిసామాన్య ప్రజలుకు. తెలియకుండా వారు ప్రమేయం లేకుండా ఇళ్ల స్థలాలు. అజ్ఞాత వ్యక్తి. ఖాదీ బండారి చిన్న పరిశ్రమల పేరుతో.తనకా లోను పెట్టి. వాడుకున్నారని. ఆ వ్యక్తి ఆ డబ్బులు కట్టనందున. వీరు స్థలాలను .ఇల్లును. గణపవరం సబ్ రిజిస్టర్ కార్యాలయం. బ్లాక్ లిస్టులో పెట్టి. పిల్లల పెళ్లిళ్లకు అవసరాలకుఅమ్ముకోవడానికి వీలు లేకుండా. పసుపు కుంకు ఆడపిల్లలకు రాయడానికి వీలు లేకుండా. ఇల్లు నిర్మాణాల కోసం లోన్లు పెట్టుకొనడానికి. ఆటంకంగా. ఉందని. బాధితులందరూ ఆరోపించారు. బాధితులు అందరూ సిపిఎం పార్టీ. ఆధ్వర్యంలో. నిడమర్రు తాసిల్దార్ కార్యాలయం వద్ద బాధితులు ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన ధర్నా కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపల్లి రమణారావు మాట్లాడుతూ. ప్రజలునివాసం ఉంటున్న. ఇల్లు స్థలాలు పై. ప్రభుత్వ రెవెన్యూ అధికారులు. వెంటనే స్పందించి. నిషేధిత బ్లాక్లిస్టులో పెట్టిన. సర్వే నెంబర్ల నుండి. 225./1..225/10. బాధితులు ఉన్న భూములు పై నిషేధం ఎత్తివేసి వారు భూములుపై హక్కులు కల్పించాలని. ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే. పోరాటం ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు అనంతరం స్పందన అధికారులకు వినతి పత్రం అందించారు. సిహెచ్ వరలక్ష్మి. పి పద్మావతి. సుబ్బరాజు .వెంకటరాజు. వెంకట సుబ్బమ్మ. సిపిఎం పార్టీ నాయకులు కోన శ్రీనివాసరావు. కానూరు రాజు. లావేటిసోంబాబు. వెలగలేటి మోహన. తదితరులు పాల్గొన్నారు

# వీర పేరంటాలమ్మ ఆలయ నూతన కార్యవర్గం నియామకం



ఉండి. మార్చి 11.ప్రభాతవార్త: వెలువరు గ్రామ దేవత శ్రీ శ్రీ వీర పేరంటాలమ్మ ఆలయ నూతన కార్యవర్గం నియామకం అయ్యింది. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నులు పండుగగా సోమవారం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పివిఎల్ నరసింహా రాజు హాజరయ్యారు. నూతన ఆలయ చైర్మన్గా గాదిరాజు వెంకట్రాజు ,బోర్డు సభ్యులుగా ముదునూరి వీర్రాజు, కల్లేపల్లి రామచంద్ర రాజు, ముత్యాలపల్లి అర్జున్ రావు, పేచ్చేటి జేజేశ్వరి, గుబ్బల సత్యవతి, మోని దమయంతి, నల్లూరి గంగారత్నం, తలపల చింపలక్ష్మి, కాళ్ళకూరి సురేష్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. వీరి నరసింహరాజు దుస్సాలుగా మెమొంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ వీర పేరంటాలమ్మ ఆశీస్సులు నియోజిక వర్గ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి నూతన కార్యవర్గం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. సైర్మన్ గాదిరాజు వెంకటరాజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానన్నారు. భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. తనకు చైర్మన్గా పదవి ఇచ్చిన నరసింహారాజుకు కృతజ్ఞతలు తెలిపారు. నరసింహారాజు, గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులతో పాటు మాజీ చైర్మన్లు కల్లేపల్లి సతీష్ రాజు, మంతెన రంగరాజు, మాజీ బోర్డు సభ్యులు ముదునూరి కొండరాజు, నాగ సంజీవ రాజు, ఎంపీపీ ఇందుకురు శ్రీహరి నారాయణరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు గల్లవెల్లి ధనుంజయ, అచ్చారావు, కరిమేరక శివ నాగరాజు, ముదునూరు సోమరాజు, ముదునూరి ప్రసాద్ రాజు, చిన్న సత్యనారాయణ రాజు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# పాలి ప్రసాద్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ పదవులిచ్చినా, ఇవ్వకపోయినా పార్టీకి కష్టపడి పనిచేసిన వ్యక్తి పాలి ప్రసాద్ అని, ఆయన మృతి చెందడం పార్టీకి తీరని లోటని టీడీపీ సీనియర్‌నాయకుడు మండవ లక్ష్మణరావు అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు పాలి ప్రసాద్ మృతికి నివాళులర్పిస్తూ సోమవారం స్థానిక దుర్గాభవాని కార్పెంటరీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో సంతాప సభ నిర్వహించారు. సభకు ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు దారం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సభాధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ పాలి ప్రసాద్‌కు ఎన్టీరామారావుకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో పాలి ప్రసాద్ అంత వీరాభిమాని మరొకరు లేరనానరు. తొలుత పాలి ప్రసాద్ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. షేక్ ముస్తఫా, నంబూరి రామచంద్రరావు, అరట్లకోట దుర్గాప్రసాద్, రావూరి కృష్ణ, చిట్రోజు తాతాజీ, తూటికుంట దుర్గారావు, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, షేక్ యాకూబ్, ఎన్ఎన్.ఇస్మాయిల్, చెరుకూరి శ్రీధర్, సుబ్బయాచారి తదితరుల పాల్గొని ప్రసాద్‌కు నివాళులర్పించారు.

# 13న కాంగ్రెస్, ఇతర పార్టీల వైసీపీలో చేరిక



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఉభయగోదావరి జిల్లాల వైసీపీ కోఆర్డినేటర్, ఎం.పీ మిథున్‌రెడ్డి సమక్షంలో ఈ నెల 13న సాయంత్రం స్థానిక దండమూడి కళ్యాణ మండపంలో కాంగ్రెస్, వివిధ పార్టీల నుంచి పలువురు వైసీపీలో చేరనున్నారని వైసీపీ నాయకుడు జెట్టి గుర్నాథరావు తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం జరిగిన మీడియా సమావేశంలో గుర్నాథరావు ప్రసంగించారు. పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని వైసీపీ పార్టీలో చేరుతున్నారని గుర్నాథరావు ప్రకటించారు. ఈ సమావేశంలో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే కాకుండా వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొంటారాన్నరు. రెండు నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో వైసీపీలో ఉన్న నాయకులందరూ కాంగ్రెస్ పార్టీకి మిత్రులే అని, అందరం కలిసి వైసీపీ విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు. జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఆళ్ళ నాని, ఏలూరు ఎం.పీ కోట శ్రీధర్, పోలవరం, చింతలపూడి ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, ఉన్నమట్ల ఎలీజా, ఏలూరు ఎం.పీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్, పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి, చింతలపూడి ఇన్‌ఛార్జ్ కంభం విజయరాజు పాల్గొంటారాన్నరు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాసరావు, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

# స్పందన అర్జీ కి నిర్ణీత సమయంలో పరిష్కారం దక్కాలి :కలెక్టర్



భీమవరం మార్చి 11 ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం – స్పందన అర్జీలను అర్జీదారులకు నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేటులోని స్పందన సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం–స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందనలో స్వీకరించిన అర్జీల పరిష్కారంపై తీసుకున్న చర్యలు అర్జీదారులలో సంతృప్తిని కలిగించేలా ఉండాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పని సరిగా పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందనలో వచ్చిన ప్రతి పిర్యాదుకు చక్కని పరిష్కారం చూపాలని అదే పిర్యాదు మరల స్పందనలో రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ సూచించారు.ఈ రోజు స్పందన కార్యక్రమంలో 253 పిర్యాదులు అందాయి.కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇచార్చి రెవిన్యూ అధికారి బి. శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, గృహనిర్మాణ శాఖ పిడి కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కె.సి.హెచ్.అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరు కార్యాలయ ఏవో పి.పాపారావు, వయోవృద్ధులు సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు

# మండపాకలో హక్కు పత్రాలు అందుచేత .



అత్తిలి – మార్చి 11( ప్రభాత వార్త ):తణుకు మండలం మండపాక గ్రామంలో నవరత్నాల కార్యక్రమంలో భాగంగా జగనన్న పేదలకు కేటాయించిన ఇంటి స్థల హక్కు పత్రములను రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు ఆదేశాల ప్రకారం తణుకు మండలం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వీర్రాజు మాట్లాడుతూ మండపాక గ్రామంలో కేటాయించిన స్థలాలకు సరిహద్దు నిర్ణయించి ,రాళ్లు పాతి , పార్టీలకు అతీతంగా హక్కుదారులైన వారికి జియో ట్యాగ్ చేసి ఎవ్వరు కూడా పట్టాలని కబ్జా చేయకుండా పగడ్బందీగా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాళ్ళ సన్యాసిరావు , పంచాయతీ కార్యదర్శి యుగంధర్ శ్రీనివాస్, వీఆర్వో మహేష్ , సొసైటీ అధ్యక్షురాలు విజయ మూర్తి ,ఏఎంసీ మాజీ చైర్మన్ ఉండవల్లి జానకి , ఎల్లారమ్మ దేవస్థానం చైర్మన్ పెండ్యాల మణికంఠ , నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ తరలింపు వద్దు



పెనుమంట్ర, మార్చి–11, ప్రభాతవార్త:: మండలంలోని నత్తా రామేశ్వరంలోని యూనియన్ బ్యాంకు ను తీసేసి వేరే గ్రామంలోని బ్యాంకులో విలీనం దిశగా ప్రయత్నించడం పట్ల ఖాతాదారులు బాధను వ్యక్తం చేశారు. బ్యాంకు విలీనం వద్దు అంటూ బిజెపి జాతీయ నాయకులు పురిగళ్ళ రఘురామును సోమవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రఘురాం నత్తా రామేశ్వరంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ ను కలసి ఖాతాదారుల యొక్క ఇబ్బందులను తెలియజేశారు. అనంతరం బ్యాంకు విలీనం కాకుండా పై స్థాయి అధికారులతో, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నత్తా రామేశ్వరం గ్రామంలోనే యూనియన్ బ్యాంక్ కార్యకలాపాలు జరిగేలా చర్యలు తీసుకుంటానని ఖాతాదారులకు తెలిపారు. బ్యాంకు విలీనం లేదా వేరే బ్యాంకులో కలపడం వల్ల ఖాతాదారులకు, గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు తదితరులకు తీవ్ర ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున బ్యాంకు విలీనం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని యంపిటిసి తమనంపూడి నాగ సత్యనారాయణరెడ్డి, కర్రీ చంద్రరెడ్డి, ద్వారంపూడి సతీష్ రెడ్డి, వీరవల్లి సత్యనారాయణ, వెలగల ధర్మారెడ్డి, కడలి రామకృష్ణ, తమనంపూడి శ్రీరామ దుర్గరెడ్డి, గోపిరెడ్డి తదితరులు కోరారు.


## ఏలూరు నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం. 4899/2024/ఎ1 | తేది : 12-03-2024

**బహిరంగ వేలము నోటీసు**

ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో గల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ ప్రక్కన 3 షాపులను అద్దె ప్రాతిపదికపై బహిరంగవేలము ద్వారా కేటాయించుటకు గాను ది.13-03-2024 తేదిన ఉదయం 11.00 గం.లకు ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణ యందు బహిరంగవేలము నిర్వహించుటకు నోటీసు జారీచేయడమైనది. అద్దె ప్రాతిపదికపై షాపులను కేటాయించుటకు :

| క్ర.నెం. | వివరము | షాపు నెంబర్లు | సాల్వెన్సీ | డిపాజిట్ మొత్తము |
|---|---|---|---|---|
| 1 | రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ ప్రక్కన | 1 | రూ.2,00,000/- | నగరపాలక సంస్థ వారు షాపులవారీగా నిర్ణయించిన సాంవత్సరిక అద్దెపై 10 శాతము ధరావత్తుగా చెల్లించవలెను |
| 2 | | 2 | రూ.1,00,000/- | |
| 3 | | 3 | రూ.1,00,000/- | |

ఇతర వివరములకు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకొనగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 70131 87783.

కమీషనర్, నగరపాలక సంస్థ, ఏలూరు

# నిడదవోలు జనసేన అభ్యర్థిగా కందుల దుర్గేష్ ప్రకటించిన పవన్ కళ్యాణ్



నిడదవోలు మార్చి 11(ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం లో త్వరలో జరగబోవు ఎన్నికలలో తెలుగుదేశం జనసేన అంటూ సాగిన ఊగేసులాటకు నేడు తెరపడింది. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేడు నిడదవోలు నియోజకవర్గం నుండి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా కందుల దుర్గేష్ పేరును ఖరారు చేయడంతో నియోజకవర్గంలో ఎవరు పోటీ చేస్తారు అనేదానికి చిక్కుముడి వీడింది. అనుహ్యంగా జరిగిన ఈ పరిణామాలు నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆశ్చర్యానికి ఆవేదనకు గురయ్యారు. తెలుగుదేశం జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన ఏలియన్స్ నియోజకవర్గాలలో నిడదవోలు నియోజకవర్గం లేకపోయినప్పటికీ రాజమండ్రి రూరల్ పంచాయతీని నిడదవోలుపై రుద్దడం భావ్యం కాదంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసి స్థానిక టిడిపి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ కన్వీనర్ బూరుగుపల్లి శేషారావును ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించాలంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసిన తరుణంలో జనసేన అభ్యర్థిగా ప్రకటించిన కందుల దుర్గేష్ వీరందరినీ కలుపుకొని వెళ్లడంలో ఏ మేరకు విజయం సాధిస్తారో వేచి చూడాలి.

# మాయాజాలంతో ప్రజల దృష్టి మరచలేరు

## - తోట సీతారామలక్ష్మి.



భీమవరం టౌన్ మార్చి 11 ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్ పాదయాత్ర చేసి నవరత్నాల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. బిజెపి తెదేపా జనసేన త్రిశూలంతో దుర్మార్గపు పాలనను అంతమొందించడానికి ముందుకు వస్తున్న తరుణంలో జగన్ సిద్ధం ఎన్నికల మహాసభలలో జనం లేకపోయినా గ్రాఫిక్స్ మాయాజాలంతో ప్రజల దృష్టిని మార్చలేరని విమర్శించారు. జగన్ ఇచ్చిన హామీలు వాగ్దానాలు నవరత్నాల పథకాల అమలులో విఫలం చెందారని మద్యపానం నిషేధం విధించకే ఓట్లు అడుగుతాను అన్న జగన్ నాసిరక మద్యం ద్వారా డిజిటల్స్ పేమెంట్లు లేకుండా లక్షల కోట్ల రూపాయలు అక్రమంగా అర్జించి ప్రజల ఆరోగ్యాలు జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. జగన్ అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపిఎస్ రద్దు చేస్తానని, నిరుద్యోగలకు జాబ్ క్యాలెండర్ ద్వారా 3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తానని,అంగన్వాడి ఉద్యోగులకు తెలంగాణ కన్న వెయ్యి రూపాయల వేతనం పెంచుతానని విద్యుత్ చార్జీలు పెంచనని ఇప్పటివరకు 9సార్లు పెంచారని ఉచిత ఇసుకను రద్దుచేసి 50 వేల కోట్ల కుంభకోణంతో 40 వేల మంది భవన నిర్మాణ కార్మికుల జీవితాలను నాశనం చేసి ఇద్దర ఆడబిడ్డల తల్లులకు ఇచ్చిన అమ్మఒడి హామీని విస్మరించి రైతులకు ఇస్తానన్న 12,500 రూపాయల రైతు భరోసా రాష్ట్ర వాటా కింద 7500 రూపాయలు చెల్లిస్తూ రైతులను మోసం చేశారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఎస్సీ, బీసీ,ఎస్టీ, ముస్లిం మైనార్టీ, కాపు సంక్షేమ అభివృద్ధి పథకాలను రద్దుచేసిన జగన్ వాలంటీర్ల ద్వారా తిరిగి అధికారంలోకి రావాలనుకోవడం అసంభవమని వచ్చేది బిజెపి టిడిపి టిడిపి జనసేన కూటమిప్రభుత్వంమేనని స్పష్టం చేశారు.

# వాలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేయాలి



పెనుమంట్ర, మార్చి-11 ప్రభాతవార్త: వాలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆచంట నియోజకవర్గ వాలంటీర్ల కన్వీనర్ కర్రి అనురాధ జోగిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం పెనుమంట్ర మండలం గరువు సచివాలయ వాలంటీర్లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల వైసీపీ పాలనలో వాలంటీర్స్ వారియర్స్ పని చేసారన్నారు. ప్రభుత్వ పథకాలు అందచేస్తూ, ప్రజలకు మరింత చేరువయ్యారని చెప్పారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో వాలంటీర్ల పాత్ర ప్రశంసనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గరువు సర్పంచ్ నాగ రాజు, గ్రామ అధ్యక్షులు కొణిదల బీమేశ్వర రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ 4 వ విడత చేయూత చెక్కు పంపిణీ



చింతలపూడి ప్రభాతవార్త మార్చి 11.... చింతలపూడి నాలుగో విడత చేయూత చెక్కు పంపిణి కార్యక్రమం లో నియోజకవర్గ సమన్వయకర్త కంభం.విజయరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలు పైబడిన మహిళలకు చేయూత కార్యక్రమం ద్వారా మహిళలు స్వయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ముఖ్యమంత్రి జగనన్న ఇప్పటికీ నాలుగు సంవత్సరాలుగా అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి ఎకౌంట్లో లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ఇలాంటి వినూత్నమైన పథకం దేశంలో మరి ఎక్కడా లేదని, చెప్పింది చేసిన ఘనత జగనన్నకి దక్కుతుందనీ విజయరాజు అన్నారు. ఈ సందర్భంగ చింతలపూడి మండలం లో చేయుత లబ్దిదారులు 5358 మంది కి సంబంధించిన 10,04,62,500 రూపాయల చెక్కును మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీరజ, వైఎస్ఆర్సిపి నాయకురాలు పొన్నాల. అనితమ్మ, పట్టణ వైసీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ నిమ్మగడ్డ దుర్గారావు, నాయకులు మిరియాల దిలీప్, గడ్డమడుగుల రాజేష్ నాయుడు, గంధం. చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పొత్తు లో టికెట్ ఎవరికిచ్చిన గెలుపుకి కృషి చేస్తాం



కొయ్యలగూడెం స్మార్ట్ విలేజ్ వార్డ్ మార్చి 11 : జనసేన పార్టీల పొత్తుతో రాష్ట్రంలో మార్పు వచ్చిందని సైకో రెడ్డి ని గద్దె దించడం కోసమే టిడిపి,జనసేన, బిజెపి పార్టీలు ఒకటయ్యాయని తెలుగుదేశం పార్టీ కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు జేష్ట రామకృష్ణారావు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. రామకృష్ణారావు ఇంటి వద్ద పార్టీ నాయకులతో విలేకరుల సమావేశాన్ని . ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఆరు సీట్లు బిజెపి, జనసేనకి, కేటాయించడం జరిగిందని, దీనిలో భాగంగా ఎస్టి రిజర్వుడు అయినా పోలవరం నియోజకవర్గం లో కూడా అధిష్టానం ఆదేశాల మేరకు జనసేన పార్టీకి సీటు ఇస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతుందని, ప్రస్తుత నియోజకవర్గ కన్వీనర్ బోరగం శ్రీనివాస్ కు సీటు రాకపోవడం బాధాకరమైన విషయం అయినప్పటికీ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బొరగం శ్రీనివాస్ కు కూడా అధిష్టానం న్యాయం చేయాలని , పట్టణ పార్టీ తరఫున ప్రతి ఒక్కరం ఎవరికి సీటు ఇచ్చిన వారి యొక్క గెలుపుకు కృషి చేస్తామని పార్టీని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని,రామకృష్ణారావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ముందుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ హస్తకళ చైర్మన్ పాలి ప్రసాద్ మృతి చెందడంతో ఆయనకు కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పూలపల్లి వెంకట్రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి, బలుసు నాగేశ్వరరావు, బెల్లాని. శ్రీనివాస్, రాచూరి మదన్, నిమ్మగడ్డ రాంబాబు, నల్లపర్తి. ఝాన్సీ,కాగితాల రవి, మలిశెట్టి కేసు బాబు, కర్రీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేత రఘురాం నత్తా రామేశ్వరంలో ప్రత్యేక పూజలు



పెనుమంట్ర, మార్చి-11, ప్రభాతవార్త: మండలంలోని నత్తా రామేశ్వరంలో వేంచేసి ఉన్న శ్రీ రామేశ్వరుడికి బిజెపి జాతీయ నాయకులు పూరిగల్ల రఘురాం దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ నత్తా రామేశ్వరాలయం ఒక విశిష్టదేవాలయమని అన్నారు. ఈ ఆలయ విశిష్టత మార్కండేయ పురాణంలోను, వాయు పురాణంలోను ఉందన్నారు. పరశురాముడు "ఏడు కోట్ల మంది మునులూ దేవర్షులతో కలసి శివ లింగాన్ని స్థాపించినందున దీనికి సప్తకోటీశ్వర లింగము" అని పేరు ఉందని అన్నారు. ఇక్కడ స్వామి వారిని పళ్ళ రసాలతో అభిషేకిస్తే ముక్తిని పొందుతామని నమ్మకం ఉండడంతో స్థానిక ఆహ్వానంతో దేవాలయ దర్శనానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం రఘురాం దంపతులను దుస్సాలువాలతో సత్కరించి, దేవాలయ చిత్ర మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి తమనంపూడి నాగ సత్యనారాయణరెడ్డి, కర్రి చంద్రరెడ్డి, ద్వారంపూడి సతీష్ రెడ్డి, వీరవల్లి సత్యనారాయణ, వెలగల ధర్మారెడ్డి, కడలి రామకృష్ణ, తమనంపూడి శ్రీరామ దుర్గరెడ్డి, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాలలోకవాతు నిర్వహించినసాయుధ పలగాలు పోలీసులు.



చింతలపూడి ప్రభాతవార్త మార్చి 11: చింతలపూడి మండలంలో సమస్యాత్మక గ్రామాలైన ఎర్రగుంటపల్లి,ప్రగడవరం గ్రామాల్లో చింతలపూడి సిఐ సుధాకర్,సబ్ ఇన్స్పెక్టర్ కుటుంబరావు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించిన సాయుధ బలగాలు, పోలీసులు.

# బొరగం శ్రీనివాస్ కే టిక్కెట్ ఇవ్వాలి

## మొడియం వెంకటకృష్ణ

జీలుగుమిల్లి, మార్చి-11, ప్రభాతవార్త:: పోలవరం నియోజకవర్గంలో అధికారి పార్టీ వైకాపాను ఓడించాలంటే టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బొరగం శ్రీనివాస్ కు టికెట్ ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మొడియం వెంకటకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన జీలుగుమిల్లిలో మాట్లాడుతూ బొరగం నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నో సేవలు అందించారు అన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం బొరగం తన ఆస్తుల సైతం అమ్ముకున్నారని అన్నారు. బొరగానికి టికెట్ విషయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం గాలి వీస్తుందని, రానున్న ఎన్నికల్లో బొరగానికి టిడిపి టికెట్ ఇస్తే గెలుపు ఖాయమని వెంకటకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.

# ఓటర్లకు అవగాహన



భీమవరం టౌన్ మార్చి 11 ప్రభాతవార్త :స్వీప్ పశ్చిమ గోదావరి జిల్లా ఆధ్వర్యంలోభీమవరం పారిశ్రామిక ప్రాంతం నందు క లా యూనియన్ బ్యాంక్ లో ఎల్ డి ఎం ఏ. నాగేంద్ర ప్రసాద్, బ్యాంక్ మేనేజర్ కె. ఉమా మహేశ్వర్గారి సహకారంతో జిల్లా స్వీప్ నోడల్ అధికారి జి సిహెచ్ ప్రభాకర్ ఖాతాదారులకు ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా ప్రవేశ పెట్టిన వి వి పి ఏ టి పని తీరు వివరించారు. అందరినీ ఓటు ఖచ్చితంగా వేయవలసింది గా కోరారు. కొంతమంది వోటర్ల సందేహాలను నివృత్తి చేసారు.

# ఎన్నికల బాండ్ల బహిర్గతం కోరుతూ ధర్నా




అత్తిలి - మార్చి 11( ప్రభాత వార్త ):అత్తిలి మండలం అత్తిలి లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వద్ద సిపిఎం అత్తిలి మండలం ఆధ్వర్యంలో ఎన్నికల బాండ్లు వెంటనే ప్రకటించాలని కోరుతూ సిపిఎం నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఎన్నికల సంఘానికి మార్చి 6 లోగా తెలియజేయాలని , ఆ వివరాలను మార్చి 13 లోగా ఎన్నికల సంఘం బహిర్గతం చేయాలనీ సుప్రీం కోర్టు ఆదేశించినా స్టేట్ బ్యాంకు వివరాలు తెలియజేయక పోవటం తగదని అన్నారు. వెంటనే వివరాలు ఎన్నికల సంఘానికి తెలియజేయాలని నాయకులు కోరారు. సీపీఎం నాయకులు కేతా గోపాలన్ , పి . ధర్మేంద్ర సురేష్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# ఎన్నికల బాండ్ల బహిర్గతం కోరుతూ ఇరగవరం లో ధర్నా




అత్తిలి - మార్చి 11( ప్రభాత వార్త ).ఇరగవరం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఎదురుగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల బాండ్లు వివరాలు తెలియజేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఎన్నికల సంఘానికి మార్చి 6 లోగా తెలియజేయాలని , ఆ వివరాలను మార్చి 13 లోగా ఎన్నికల సంఘం బహిర్గతం చేయాలనీ సుప్రీం కోర్టు ఆదేశించినా స్టేట్ బ్యాంకు వివరాలు తెలియజేయక పోవటం తగదని అన్నారు. వెంటనే వివరాలు ఎన్నికల సంఘానికి తెలియజేయాలని నాయకులు కోరారు. సీపీఎం నాయకులు కామన మునుస్వామి , ఇల్లేంద్ర పర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేక పిల్లలను కరిచిన కుక్కలు

## - 11 పిల్లలు మృతి



చాట్రాయి, మార్చి11, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో మేక పిల్లలపై కుక్కలు దాడి చేసి కరవడంతో 11 పిల్లలు అక్కడికక్కడే మృతి చెందాయి. చనుబండ గ్రామానికి చెందిన మోదుగు జోజి మేక పిల్లలను ఇంటి వద్ద ఉంచి మేకల కాపలా కోసం బయటకు వెళ్ళగా చుట్టుపక్కల ఉన్న ఊర కుక్కలు దాడి చేసి గాయపరచడంతో పిల్లలు మొత్తం మృతి చెందాయి. యజమాని ఇంటికి వచ్చి చూసుకునేసరికి మేకలు మృతి చెంది ఉండగా బోరున విలపిస్తున్నారు. సుమారు లక్ష రూపాయలకు పైగా విలువ చేసే మేకలను కుక్కలు దాడి చేసి చంపాయని నిరుపేద కుటుంబీకులమైన మేము మేకల పెంపకం పైనే ఆధారపడి బతుకుతున్నామని మమ్మల్ని ఆదుకోవాలంటూ బోరున వినిపిస్తున్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



పెనుమంట్ర, మార్చి-11, ప్రభాతవార్త: ఆచంట మండలం కరుగోరుమిల్లిలో జిల్లా పరిషత్ నిధులతో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దిగుమర్తి సూర్య కుమారి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. పిప్పర పల్లి వారి పాలెంలో గ్రావెల్ రోడ్ నిర్మాణం, శెట్టిబలిజ వారి పాలెంలో కల్వర్టు నిర్మాణం, కండెలవారి పేటలో పంటకాలవపై వంతెన, రేవు నిర్మాణం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు. వైసీపీ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలో గెలిచి పలు అభివృద్ధి కార్యక్రమాలు నాంది పలుకుతున్న ఎంపీపీని సూర్య కుమారి సేవలపట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మండలంలో జనసేన ఎన్నికల ప్రచారం జోరు బొమ్మిడి నాయకర్



మొగల్తూరు మార్చి 11 ప్రభాతవార్త: రానున్న ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ పొత్తులో భాగంగా మండలంలోని కేపీ పాలెం నార్త్ గ్రామ పంచాయితీ పరసా వారి మెరక నుండి నంబుల వారి మెరక గ్రామాలలో జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి సోమవారం నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ గ్రామాలలో పర్యటించి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ అభ్యర్థికి గాజు గ్లాస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు ఆయనకు ముందుగా మహిళలు గ్రామా నాయకులు నుదుటన తిలకం దుద్ది మెడలో పూలమాలవేసి శాలువా కప్పి పసుపు అందించి స్వాగతం పలికారు అనంతరం జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ మిత్రపక్షం బిజెపి పార్టీ వైఎస్ఆర్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు కంకణం కట్టుకున్నారని ఆయన అన్నారు ఈ గ్రామం కి వెళ్లిన ఆయనకు ఆధార అభిమానులు ఎక్కువగా ఉన్నాయని అన్నారు మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానంతో నారా చంద్రబాబునాయుడు అభిమానంతో ఈసారి తప్పు చేయము నారా చంద్రబాబు నాయకత్వాన్ని పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని నిలబెడతామన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని గట్టెం శ్రీను, నిప్పులేటి తారకరామారావు, కొట్టు రామాంజనేయులు, వట్టిప్రోలు సతీష్, గుబ్బల మార్రాజు, లక్కు బాబీ, బొక్కా చంటి, ఉప్పులూరి రాంబాబు, పులపర్తి రాంబాబు, కందులపాటి బాలాజీ, కందులపాటి రామకృష్ణ, బొడ్డు త్రిమూర్తులు, పోతాబత్తుల పెద్దిరాజు, పోతాబత్తుల శ్రీను, అందే రంగబాబు, పులపర్తి వంశీ, ఉప్పులూరి విజయరాజు, కందులపాటి రాజు, టేకుమూడి బాలకృష్ణ, కందులపాటి ఏసురాజు, గన్నాబత్తుల ఫణి మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి స్థల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత...



ఉండి. మార్చి11. ప్రభాత వార్త :అర్హులైన పేదల సొంతింటి కల నెరవేర్చిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి అని ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్, డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. మండల పరిధిలోని మహాదేవపట్నం, వెలి వర్రు గ్రామాలలో ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను నరసింహా రాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కల్లేపల్లి సతీష్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు . రాష్ట్రంలో లక్షలాదిమందికి రిజిస్ట్రేషన్ పత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. పేదల పక్షపాతి జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులు జగన్మోహన్ రెడ్డికి నియోజకవర్గం లో తనకు ఉండాలని ఆకాంక్షించారు. మంచి ఎవరు చేస్తున్నారు ఒకసారి ప్రజల ఆలోచించాలన్నారు. నియోజవర్గంలో సేవ చేసే భాగ్యం ఈసారి తనకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపట్నం వైస్ సర్పంచ్ ముదునూరి ప్రసాద్ రాజు, వెల్లి వర్రు గ్రామ సర్పంచ్ అంజనీదేవి, ఎంపీటీసీ త్రిమూర్తులు మాజీ సర్పంచ్ దుర్గారావు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ముదునూరు కొండరాజు, ఎంపీపీ హిందూపూర్ శ్రీహరి నారాయణరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు, గల్లవిల్లి ధనుంజయ, అచ్చారావు, చిలుకూరు సర్పంచ్ ముదునూరు సోమరాజు, నాగ సంజీవ రాజు, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బాబు జగజ్జీవన్ రావు విగ్రహ ఆవిష్కరణ.



చింతలపూడి ప్రభాతవార్త మార్చ్ 11: చింతలపూడి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విస్సంపల్లి సుందర్రావు ఆధ్వర్యంలో చింతలపూడి ఫైర్ స్టేషన్ నుండి కార్యకర్తలు అభిమానులు భారీ ర్యాలీగా బయలదేరి చింతల పూడి కాంగ్రెస్ పార్టీ చేరుకుని కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన బాబు జగజ్జీవన్ రావు విగ్రహాన్ని స్టీరింగ్ కమిటీ కార్యనిర్వహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ ప్రారంభించారు ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రతి మహిళకు తన ఎకౌంటుల్లో 5000 రూపాయలు వేయడం జరుగుతుందని కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్రంలో కాంగ్రెస్ ఉండగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ వంటి మంచి కార్యక్రమాలు జరిగాయని అన్నారు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైయస్ షర్మిల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఇవ్వటం పట్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కార్యకర్తల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తున్నారని అన్నారు త్వరలోనే ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తార ని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకు ప్రసాద్. కొనకల రామారావు సుందరం ఆశావాహులు దువ్వూరి బాబురావు ఉ ప్పె జయరాజు వెంకటరత్నం నాయకులు మన్యం వెంకటేశ్వరరావు పింగుల సుబ్బారావు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్నికల బాండ్లు వివరాలు ఎస్.బి.ఐ వెంటనే ప్రకటించాలి




పెనుమంట్ర, మార్చి-11, ప్రభాతవార్త: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల బాండ్లు వివరాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి వెంటనే ప్రకటించాలని, కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వాలని కోరుతూ పెనుమంట్ర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద సిపిఎం పార్టీ మండల కమిటీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఆకుల హరే రామ్ మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు విరుద్ధమని, గత నాలుగేళ్లలో అమ్మిన బాండ్లు, వాటిని కొన్నవారిని సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీ లోగా బ్యాంకు కి అందించాలని తెలిపారు. ఈసీ ఈ వివరాలను మార్చి 13వ తేదీ లాగా బహిర్గత పరచాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్బిఐ విఫలమైందని విమర్శించారు. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్బిఐ కి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసిందని అన్నారు. ఆ వివరాలు వెల్లడించడానికి బదులు ఎస్బిఐ గడువు ముగుస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించటం సిగ్గుచేటని తెలిపారు. జూన్ 30 కల్లా సమాచారం అందిస్తామని బిజెపి చెప్పటంలో నాటకం అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు లోనై వివరాలు ఇవ్వడంలో యాక్షన్ చేయకుండా ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించి వివరాలన్నీ ఎస్బిఐ అంద జేయాలని కోరారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ వారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు, మండల కమిటీ సభ్యులు బత్తుల విజయకుమార్, పార్టీ సభ్యులు చింతపల్లి అప్పారావు, కుడిపూడి నాగేశ్వరరావు, గంటి ఆంజనేయులు, మల్లుల శ్రీనివాస్, వెంకటరాజు శ్రీరామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల బాండ్లు బహిర్గతం చేయాలి




పోడూరు, మార్చి-11, ప్రభాతవార్త: రాజకీయ పార్టీల బాండ్ల వివరాలు ప్రకటించాలని సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేసారు. సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో కవిటం ఎస్ బి ఐ వద్ద రాజకీయ పార్టీల బాండ్లు బహిరంగపరచాల ధర్నా నిర్వహించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ సతీష్ కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అన్ని రాజకీయ పార్టీల బాండ్లు బహిరంగ పార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు బొంతు శ్రీను, కాకర వెంకటేశ్వర్లు, బూరాబత్తుల వెంకట్రావు, గుబ్బల రామస్వామి దొంగ శీను ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన గుడాల

పోడూరు, మార్చి-11, ప్రభాతవార్త: పాలకొల్లు మండల జీసీఎస్ కన్వీనర్ పార్సి వెంకటరత్నంను వైకాపా పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త గుడాల శ్రీహరి గోపాలరావు సోమవారం పరామర్శించారు. వెంకటరత్నం రాజమండ్రిలోని సాయి ఆసుపత్రిలో బోన్ శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో గుడాల రాజమండ్రి వెళ్లి వెంకటరత్నం పరామర్శించి ధైర్యం చెప్పారు. ఏదైనా అవసరం ఉంటే ఫోన్ చేయమని, అధైర్య





పడుద్దని, త్వరగా కోలుకొని క్షేమంగా ఇంటికి చేరుకోవాలని గుడాల ఆకాంక్షించారు. అదేవిధంగా మండలంలోని పెనుమదంలో చెట్టుపై నుండి కింద పడి తలకు ఆపరేషన్ చేయించుకున్న సింహాద్రి అప్పన్నను గుడాల పరామర్శించారు. తలకు రెండోసారి ఆపరేషన్ కు అయ్యే ఖర్చులను వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సింహాద్రి అప్పన్నకు గుడాల రూ.10.00 వేలు, మండల వైకాపా కన్వీనర్ పితాని సత్యనారాయణ రూ.5000/-, కొల్లి వెంకట్రావు రూ.1000/-, అందజేశారు. గుడాల వెంట మండల అధ్యక్షులు పితాని చిన్న, గ్రామ అధ్యక్షులు గెద్దాడ యేసు, సొసైటీ అధ్యక్షులు కె. వీరస్వామి, సేవాదళ్ రాష్ట్ర సెక్రెటరీ బొడ్డు సుబ్బారావు, బాబీ, దొంగ భాస్కర్, బీర రాజశేఖర్, పాఠంశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథరాజుకు బీసీ సంఘం పెద్దలు కృతజ్ఞతలు

పోడూరు, మార్చి-11, ప్రభాతవార్త: పోడూరు మండలం గుమ్ములూరు గ్రామంలో (రావిగొప్ప) పి.పోలవరం, పండిత విల్లూరు గ్రామాలకు టీటీడీ దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా బిసి రామాలయాలకు రూ.30.00 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులను సమకూర్చినందుకుగాను బీసీ సంఘం పెద్దలు తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం



లో జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ కె. పద్మనాభరాజు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన మామిడి మార్కెట్

### - ధర దిగుబడి ఆశాజనకంగా లేదంటున్న అన్నదాతలు
### - తేనెమంచుతో మంగు తీవ్రత

ప్రభాతవార్త చాట్రాయి : చాట్రాయి మండలంలో మామిడి మార్కెట్ మొదలైంది. మండలంలో సుమారు 15 వేల ఎకరాలలో మామిడి సాగు ఉండగా ఈ ఏడాది దిగుబడి నామమాత్రంగా ఉందని అన్నదాతలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ధర కూడా ఆశాజనకంగా లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మార్చి నెలలో తోతాపురి టన్ను ధర టన్ను నలభై వేలకు పైగా అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది మాత్రం 25 వేలకు పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బంగినపల్లి కూడా గత ఆడది కంటే కాపు తక్కువగా ఉందని రైతులు తెలియజేస్తున్నారు. మామిడి పంట ఏడాదికి ఒకసారి వస్తుండగా పూత వచ్చే ముందు నుండి పురుగు మందులు పిచికారి చేయడంతో పాటు నిత్యం తెగుళ్లను గమనిస్తూ వాటిని నివారించేందుకు అనేక రకాల పురుగు మందులను పిచికారి చేయాల్సి వస్తుందని రైతులు తెలియజేస్తున్నారు. ఇప్పటికే మామిని మీద పెట్టుకున్న ఆశలు వదులుకున్న రైతులు ఏడాదికి ఏడాది మామిడి చెట్లు నరికి కొందరు మొక్కజొన్న సాగు చేస్తుండగా మరి కొందరు పామాయిల్ పంట పై దృష్టి సారించారు. అందువల్లే గతంలో 30 వేల ఎకరాల వరకు ఉన్న మామిడి సాగు నేటికీ పదిహేను వేలకు పడిపోయింది. ఇదేవిధంగా కొనసాగితే భవిష్యత్తులో మామిడి పంట కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఉద్యానవన శాఖ అధికారులు కూడా మామిడి పంటపై రైతులకు అవగాహన




కల్పించే పరిస్థితి దామమాత్రంగా ఉండటంతో రైతులు పురుగు మందుల యజమానులు చెప్పిన మందులను పిచికారి చేస్తూ కాలక్షేపం చేస్తున్నారు. కొట్లాది రూపాయలు టర్న్ అవర్ జరిగే మామిడిపంటపై ప్రభుత్వం కూడా దృష్టి పెట్టకపోవడంతో రైతులు నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూజివీడులో మామిడి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ ఈ ప్రాంత రైతాంగానికి ఇటువంటి ప్రయోజనం జరిగిన దాఖలాలు కానరావడం లేదు. గతంలో మామిడి రైతులకు సబ్సిడీపై ఎరువులను ప్రభుత్వం సరఫరా చేస్తూ ఉండగా గత పది ఏళ్లుగా సబ్సిడీ ఊసే లేని పరిస్థితి ఏర్పడడంతో రైతులు అధిక ధరలతో రసాయనిక ఎరువులు కొనుగోలు చేసి చివరకు నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని బోరన విలపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మామిడి రైతులపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజల వద్దకే సంక్షేమ పథకాలతో పెరిగిన జీవన ప్రమాణాలు

అత్తిలి - మార్చి 11( ప్రభాత వార్త ): అర్హత గల ప్రతి ఒక్కరికి వారి గడపవద్దకే సంక్షేమ పథకాలు అందచేయటంతో వారి జీవన ప్రమాణాలు పెరిగాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి మండలంలో మంత్రి నాగేశ్వరరావు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అవసరమైన వనరులను ముఖ్యమంత్రి జగన్ గ్రామాలలోనే కల్పించినట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనకు , ప్రస్తుత తమ ప్రభుత్వ పాలనకు గల వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని మంత్రి నాగేశ్వరరావు కోరారు. అత్తిలి రాజకవీధిలో 12 లక్షలతో నిర్మించిన భవనం పై అంతస్తును ప్రారంభించారు. పేద పేటలో 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ ను , బొంతువారిపాలెం లో 24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడ సిసి రోడ్డుకు శంఖుస్థాపన చేసారు. పాలి లో వైఎస్సార్ కాలనీ ముఖ ద్వారాన్ని ప్రారంభించారు. అత్తిలి ఏ. ఎమ్. సి చైర్మన్ బుద్ధరాతి



భరణి ప్రసాద్ , అత్తిలి మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ,అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యనారాయణ , జెడ్ పిటిసి అడ్డాల జానకి ,జిల్లా కోఆప్షన్ సభ్యులు హబిబుద్దీన్ , అత్తిలి సర్పంచ్ గంటా విజేత,అత్తిలి ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , బీసీ సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు ,అత్తిలి టౌన్ అధ్యక్షులు పోల్నాటి చంద్ర రావు , ద్వారకా తిరుమల దేవస్థానం మాజీ సభ్యులు కంకటాల సతీష్, దిరిశాల నాగబాబు,గారపాటి నాగరాజు, గంటా నాగరాజు,పాలి ఎంపిటిసి నల్లమిల్లి నాగమణి , మాజీ సర్పంచ్ నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి , బాలాజీ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

లింగపాలెం ప్రభాతవార్త మార్చి 11.... సాంఘిక సేవా సంస్థ ప్రభ అభ్యుదయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యం నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు శ్రీమతి కొలుకులూరి ప్రభ ఆప్తల్ మల జస్ట్ కంటి పరీక్షలు నిర్వహించారు. లోపుడి గ్రామం ముసునూరు ప్యారిస్ ఏలూరుజిల్లా,మరియు సుందరాజిపేట గ్రామం, ధర్మాజీగూడెం పారిస్ లలో సుమారు 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. లోపుడీ లో 60 మంది సుందరాజుపేటలో 40 మందికి ఒ.పి. నిర్వహించారు. 10మందికి ఆపరేషన్లు అవసమవుతాయని వారికి ఏలూరు ప్రభుత్వ వైద్యాశాలలో ఉచిత ఆపరేషన్లు చేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోపుడి ఫాథర్ జాన్ ,ఫాదర్




ప్రసాద్ ఏపీ ఎస్ ఎస్ , పి ఏ ఎస్ ఎస్ సంస్థ నిర్వాహకులు కొలుకులురి ప్రభ ఏలూరు టీమ్ పాల్గొన్నారు.

## గ్రామానికి ఉడతా భక్తి సహాయం అందించిన ధనలక్ష్మి.

అత్తిలి - మార్చి 11( ప్రభాత వార్త ): నేనుసైతం గ్రామం కోసం తనవంతు సహాయాన్ని అందించింది గుమ్మంపాడు కు చెందిన ఉడతల ధనలక్ష్మి . సాధారణ గృహిణి అయిన ధనలక్ష్మి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లి వచ్చింది. సంతానం లేని ఆమె గ్రామానికి తనవంతు సహాయాన్ని అందచేయాలని నిర్ణయంచింది . అనుకున్నదే తడవుగా డెల్టా ప్రాంతానికి అన్నం పెట్టిన కాటన్ దొర విగ్రహం పెట్టాలని గ్రామస్తులను కోరటంతో పాటు విగ్రహం నిమిత్తం 5 లక్షల విరాళం అందచేసింది . గ్రామం లోని రుద్రభూమి అభివృద్ధి నిమిత్తం లక్ష



రూపాయలను అందచేసింది . రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కాటన్ విగ్రహాన్ని ఆవిష్కరించి దాతను అభినందించారు. సర్పంచ్ వేగేశ్న సత్యనారాయణరాజు , బల్లిపాడు సర్పంచ్ కసిరెడ్డి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువులకు కృత్రిమ గర్భధార చేసినట్లైతే జాతి దూడలు జన్మిస్తాయి

కైకలూరు మార్చి 11 (ప్రభాతవార్త) పాడి పశువులకు సకాలంలో కృత్రిమ గర్భధార చేసినట్లైతే మేలు జాతి దూడలు జన్మిస్తాయని, తిరుగుపోర్లు పశువులకు చికిత్స చేయించుకొని కృత్రిమ గర్భధార చేసినట్లైతే తద్వారా పాడి పరిశ్రమ లాభసాటిగా ఉంటుందని ఏలూరు జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. గెద్దం నెహ్రూ బాబు తెలిపారు.సోమవారం కలిదిండి మండలం లోని సానారుద్రవరం గ్రామంలో పశు సంవర్ధక శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన లేగ దూడల ప్రదర్శన మరియు పశువులలో గర్భ కోశవ్యాధి నివారణ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా హాజరై తెలిపినారు.ఏలూరు డివిజన్ ఉప సంచాలకులు డా. టేకి గోవిందరాజు పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ చూడి మరియు పాడి పశువులకు సరైన పోషణ ఇవ్వాలని అదేవిధంగా 3 నెలల దూడల స్థాయి నుండి గర్భం ఎదుగుదల ప్రారంభమవుతుందని, కాబట్టి దూడల యాజమాన్యం మరియు పోషణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దూడలకు షెడ్యూలు ప్రకారం ఎలికపాముల మందు మరియు వ్యాధి నిరోధకటీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.పశు గణాభి వృద్ధి సంస్థ గన్నవరం కారి నిర్వహణాధికారి డా. శ్రీనివాస్ రైతులతో మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యమును ఉపయోగించుకొని పెయ్యదూడలను పొంది తద్వారా పాడి ఉత్పత్తిని పెంచుకొని ఆర్థికముగా లబ్ది పొందాలని కోరినారు. ఒక్కొక్క లింగ నిర్ధారిత వీర్యనాలిక ఖరీదు రూ. 1350/- లని, అందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.850/- పోగా రైతు లబ్దిదారుని వాటాగా రూ. 500/- చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. మొదటి యదలో ఒక వీర్య నాలికను ఉపయోగించి తదుపరి యదలో రెండవ నాలికను (మధ్య సమయం 20 రోజులు) ఉపయోగించినప్పటికీ గేదె సూడి కాని యెడల సదరు రైతుకు ముందుగా చెల్లించిన రుసుము సంస్థ ద్వారా తిరిగి రైతుకు చెల్లించెదరన్నారు. సానారుద్రవరం మరియు పరిసర గ్రామముల నుండి లేగ దూడల ప్రదర్శనకు 31 దూడలు హాజరవ్వగా గర్భకోశ వ్యాధి నివారణ శిబిరానికి 45 పాడి పశువులకు వ్యాధి నిర్ధారణ




చేసి ఉచితంగా చికిత్స చేసి తదుపరి వైద్యనిమిత్తం మందులు సరఫరా చేసారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నున్న రాజేశ్వరి, ఎంపిటిసి తమనాల మహాలక్ష్మి పాల్గొన్నారు.

## శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి మహాశివరాత్రి ఆదాయం రూ.25 లక్షల 89 వేలు

కలిదిండి మార్చి 11 (ప్రభాతవార్త) కలిదిండి భోగేశ్వరలంకలో స్వయంభుగా కొలువైయున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాల్లో భక్తులు వేసిన కానుకులను సోమవారం ఉదయం 11గంటల నుండి ఏలూరు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సుధాకర్ మరియు ఉత్సవాల ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్తల మండలి సమక్షంలో హుండీలు తెరిచి లెక్కించగా రూ 25 లక్షల 89 వేల 979 రూపాయిలు స్వామివారికి ఆదాయం వచ్చినట్లు ఆలయకార్యనిర్వహణ అధికారిశింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఏ ఏ రూపంలో ఆదాయం వచ్చినవో వివరాలు ఇలా ఉన్నాయి. విఐపి దర్శనం ద్వారా రూ 2,97,600లు,ప్రత్యేక దర్శనం ద్వారా రూ 80 వేలు, విరాళములు ద్వారా రూ 4,17,169లు, షాపు అద్దెలు వలన రూ2,32,800,కొబ్బరి



చిప్పల లైసెన్స్ వలన రూ38వేలు,అభిషేకం టికెట్ల వలన రూ 1500,వాహన పార్కింగ్ వలన రూ 1,66000,లడ్డు ప్రసాదం విక్రయ వలన రూ 37000,హుండీలు వలన రూ13,19,910లు రాగా మొత్తం కలపగా రూ 25,89,979 లు ఆదాయంగా వచ్చినదని ఈవో శ్రీనివాసరావు వివరించారు.మహాశివరాత్రి మహోత్సవాలు విజయవంతంగా అగుటకు సహాయ సహకారాలు అందించిన పోలీసు వారికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు భక్తులకు ఈవో సింగనపల్లి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు చెరుకువాడ బలరామరాజు,కూచిపూడి సుబ్బలక్ష్మి,వడుపు రామారావు, చైర్మన్ పిఎసిఎస్ కలిదిండి చిట్టూరి శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు ఐలూరి ఉమా శంకర్ శర్మ,గ్రామ ప్రముఖులు చిట్టూరి నాగేశ్వరరావు ,పోతురాజు లక్ష్మణ్ రావు, నున్న భగవాన్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. .

## శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

కైకలూరు మార్చి 11 (ప్రభాతవార్త) మండలంలోని కొల్లేటికోట గ్రామంలో కొలువైయున్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను స్థానిక శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు,శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణలు సోమవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి కే.వి గోపాలరావు, ఆలయ ధర్మ కర్త మండలి సభ్యులు ఎమ్మెల్యే డిఎన్ఆర్ కుటుంబ సభ్యులకు మరియు ఎమ్మెల్సీ వెంకటరమణలకు సాదర స్వాగతం పలికగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దర్శనార్థం విచ్చేయు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించారని, అలాగే ఈ అనివేటి మండపం నిర్మాణమును పూర్తి ప్రజా విరాళం మరియు నా స్నేహితుల సహకారంతో నిర్మించామన్నారు.కోరిన కోరికలు తీర్చే చల్లని తల్లి శ్రీ పెద్దింట్లమ్మ తల్లిని దర్శనం చేసుకుని ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, రాష్ట్ర బిసి నాయకులు ముంగర నరసింహ రావు, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, బలే సముద్రుడు, ఘంటసాల జగన్నాధం, దేవస్థానం చైర్మన్ పులవర్తి లక్ష్మణ్, దేవస్థానం కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి జి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## 185 కాంట్రాక్ట్ ఉద్యోగులకు పర్మినెంట్ పత్రాలు అందజేత : కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త-ఏలూరు : వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించిన 185 మందికి సోమవారం గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి చేతుల మీదుగా పర్మినెంట్ ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమం తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని శర్మిష్ట మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జి.వో.ఎంఎస్ నెం. 30, 31 ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 269 కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల ప్రతిపాధనలు ప్రభుత్వానికి పంపగా 185 మందిని పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించడం జరిగిందని చెప్పారు. వీటిలో జివోఎంఎస్ నెం.30 ప్రకారం 161 హెల్త్ అసిస్టెంట్లు (పురుషులు)లను ప్రతిపాధించగా 114 మందిని పర్మినెంట్ ఉద్యోగస్తుగాను, ల్యాబ్ టెక్నిషియన్స్ 14 మందికి ఒకరు, ఫార్మాలాజిస్టు 14 మందిని ప్రతిపాధించగా 9 మందిని, కంటి పరీక్షలు చేసే ఇద్దరిని ప్రతిపాధించగా వారిని సెలక్ట్ చేయలేదు.



జివోఎంఎస్ నెం.31 ప్రకారం 78 ఎఎన్ఎం (స్త్రీలు)లను ప్రతిపాధించగా 61 మందిని రెగ్యులర్ గా చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిఐఇ డా. నాగేశ్వరరావు, డిసిహెచ్ ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా జగన్ పాలన: ఎమ్మెల్యే గ్రంధి



వీరవాసరం, ప్రభాతవార్త, మార్చి 11: అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా జగన్ పాలన చేస్తున్నారని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెరికిపాలెం, మెంటేపూడి గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో సోమవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తూ ప్రజలందరికీ మౌలిక వసతులను కల్పిస్తున్న జగన్ పాలన జన రజకంగా ఉందన్నారు. గ్రామాలలో సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగన్ కల్పిస్తున్న పథకాలు, సదుపాయాల గురించి ప్రజలతో ఎమ్మెల్యే చర్చించారు. పెరికిపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో త్రాగునీరు కొరకు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా చేయడం జరిగింది. అదేవిధంగా మెంటేపూడి గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో భీమవరం ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా మల్లేశ్వరరావు, గొలగాని సత్యనారాయణ, నూకల కనకారావు, కదలి ధర్మారావు, గూడూరి ఓంకారం, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహా కరుణ శాకాహార ర్యాలీ

వీరవాసరం, ప్రభాత వార్త, మార్చి 11: జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూమెంట్ ఆధ్వర్యంలో మండలంలోని చింతలకోటి గర్వు, వీరవల్లి పాలెం, నడపనవారిపాలెం గ్రామాల్లో అహింసా మహాకరుణ-శాకాహార ర్యాలీని సోమవారం నిర్వహించారు. ర్యాలీని చింతలకోటిగర్వు శివాలయం వద్ద గ్రామసర్పంచ్ దాసరి మహాలక్ష్మి -మాణిక్యాలు జెండా ఊపి ప్రారంభించారు. శాకాహార ప్రాముఖ్యతను తెలియపరచే ప్లకార్డులు ప్రదర్శిస్తూ, శాకాహార నినాదాలు చేస్తూ ప్రతిఇంటికి పుస్తకాలు, కరపత్రాలు అందించి గ్రామకూడళ్ళల్లో పిరమిడ్ మాస్టర్స్ మానవహారంగా ఏర్పడి ధ్యానవిశిష్టతను, శాకాహార ప్రాముఖ్యతను ప్రజలందరికి తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా పి




ఎస్ ఎస్ ఎం అధ్యక్షుడు రుద్రరాజు పెద్దివర్మ, శివాలయం కమిటీ ఛైర్మన్ దాసరి సత్యనారాయణ, యిర్రింకి కొండ, శివాజీ, పంజా రమా, పి.దుర్గ, సుబ్బరాజు, బాబి, కృష్ణారావు, వివిధ గ్రామాలకు చెందిన ధ్యానమిత్రులు పాల్గొన్నారు.

## తూర్పుపాలెంలో పట్టాలను పంపిణీ చేస్తున్న శ్రీరంగనాథరాజు
### - ప్రతి పేదవాడికి సొంతిల్లు: ఎమ్మెల్యే

పోడూరు, మార్చి 11, ప్రభాత వార్త : ప్రతి పేదవాడికి సొంతిల్లు సాకారమే లక్ష్యంగా కాలనీలను ఏర్పాటు చేసి స్థలం, నిర్మాణానికి రుణం అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కిందని ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం సిద్ధాంతం లంక భూములకు సంబంధించి బి క్లాస్ పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్దేశాన్ని గుర్తించి లబ్దిదారులు త్వరితగతిన గృహాలు నిర్మించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, సర్పంచులు ఇళ్ల లక్ష్మీచంద్రిక, గొట్టుముక్కల సోనియారాణి,



రమేష్ కుచ్చర్లపాటి పద్మనాభరాజు, నాయకులు గెద్దాడ ఏకలవ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## సమావేశంలో మాట్లాడుతున్న పివిఎల్ నరసింహారాజు



కాళ్ల మార్చి 11, (ప్రభాతవార్త) మండలంలోని అర్హత గల లబ్ధిదారులందరికీ ఇంటి స్థలముల రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలు అందజేయడం జరిగిందని ఉండి నియోజకవర్గ వై.సి.పి. కన్వీనర్ పి.వి.ఎల్.నరసింహారాజుఅన్నారు. మండలంలోని కోపల్లెలో (వేంపాడు,కోపల్లె , బొండాడ, బొండాడ పేట, జక్కరం, ఎల్ . ఎన్.పురం, ఆనందపురం) గ్రామాలకు చెందిన ఇళ్ల పట్టాల (ఇంటి స్థలముల రిజిస్ట్రేషన్ హక్కు పత్రముల) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శిరీష విశ్వనాథరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో వేంపాడు,కోపల్లె , బొండాడ, బొండాడ పేట, జక్కరం, ఎల్ . ఎన్.పురం, ఆనందపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు తమ గ్రామంలో ఇళ్ల స్థలాలు పట్టాలు అందజేయటం ఆనందదాయకమన్నారు. తన పుట్టినరోజు నాడే ఈ విధంగా అందరికీ పట్టాలు పంపిణీ చేయడం తనకు శాశ్వతంగా గుర్తుండిపోతుందన్నారు. కార్యక్రమంలోవేంపాడు,కోపల్లె , బొండాడ, బొండాడ పేట, జక్కరం, ఎల్ . ఎన్.పురం, ఆనందపురం గ్రామానికి సర్పంచులు, ఎంపీటీసీలు వైసిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లాకు చెందిన ఎన్నికల సామాగ్రి భద్రపరిచిన గోదాంను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీచేసే ప్రక్రియలో బాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సందర్శించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నున్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోదాం ను సందర్శించి గోదాముకు వేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవిఎం, వివి.ప్యాట్ గోదాంను క్షుణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవిఎం గోదాం వద్ద



ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ డి.పుష్పమణి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన సత్యనారాయణ (ఆప్), సాదే బాబు ప్రసాద్, (కాంగ్రెస్) ఆదిశేషు (సిపియం), అచ్యుత్,(టిడిపి) కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, పాల్గొన్నారు.

# జీవితాలు దీపాల కాంతివంతం
# చిరునవ్వుల వెలుగుల వ్యాప్తివంతం

## 2017 నుండి 1.65 కోట్లు విద్యుత్ కనెక్షన్లు జారీ

- 1,21,324 గ్రామాలకు విద్యుద్దీకరణ (మజ్‌రాలు)
- రూ.21,000 కోట్ల పెట్టుబడితో 176 ట్రాన్స్‌మిషన్ సబ్‌స్టేషన్‌లు మరియు విద్యుత్ లైన్‌ల చైతన్యవంతం
- 2600 మెగావాట్‌ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ల స్థాపన
- గ్రామీణ ప్రాంతాలకు 18 నుంచి 20 గంటలు, తహసిల్ హెడ్ క్వార్టర్‌లకు 21 నుంచి 22 గంటలు, మరియు జిల్లా హెడ్ క్వార్టర్‌ల వద్ద 24 గంటలు విద్యుత్ సరఫరా
- 33/11KV కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌లు 740, స్థాపించడం మరియు 1589 విద్యుత్ సబ్ స్టేషన్‌ల సామర్థ్యం పెంపుదల.
- 16,348 MW నుండి 28,900 MW కు విద్యుత్ ప్రసార విధానం యొక్క మొత్తం సామర్థ్యం పెంపుదల
- కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్, బయో బొగ్గు, బయోడీసెల్/బయో ఇథనాల్‌ల అభివృద్ధి.
- గోరఖ్‌పూర్‌లో కంప్రెస్డ్ బయోగ్యాస్ స్థాపన
- 'బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్'వేను 'సౌర విద్యుత్ ఎక్స్‌ప్రెస్ వే'గా పురోగతి
- 328 MW సౌర పైకప్పు విద్యుత్ ఉత్పాదక ప్లాంట్ స్థాపన
- అయోధ్య, వారణాసి పుణ్యక్షేత్రాలను నమూనా సౌర విద్యుత్ ఉత్పాదక నగరాలుగా పరివర్తన
- ప్రస్తుతం అయోధ్యలో 10కిమీ రోడ్ పొడవున సౌర విద్యుత్ సుందర వీధి దీపాల అలంకరణతో ప్రపంచ స్థాయిలో కొత్త రికార్డు
- బుందేల్‌ఖండ్‌లో హరిత ఇంధన కారిడార్-2 ప్రాజెక్ట్ క్రింద సౌర విద్యుత్ వెలుగులు
- 4000 MW సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పాదన ప్రణాళికకు పార్క్ అభివృద్ధి
- విద్యుత్ విధానం యొక్క స్మార్ట్ మీటరింగ్ మరియు ఆధునీకరణ పురోగతి కొరకు ప్రసార పంపిణీ రంగంలో అధునాతన పథకాలు అమలు
- 1 లక్ష మందికంటే ఎక్కువగా రైతుల ప్రయోజనం పొందేటట్టుగా, డార్క్ జోన్స్‌లో ప్రవేటు గొట్టపుబావుల కనెక్షన్లపై ఆంక్షల తొలగింపు
- ప్రైవేట్ గొట్టపు బావులకు విద్యుత్ బిల్లులపై 100 శాతం రిబేటు మరియు 24 గంటలలో తప్పుడు ట్రాన్స్‌ఫార్మర్‌ల పునఃస్థాపించే హామీ చర్యలు.







## అవిఘ్నంగా నిరంతర విద్యుత్

## డబుల్ ఇంజన్ యొక్క ప్రభుత్వం

సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఉత్తరప్రదేశ్.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.